జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు అలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 36 | హైదరాబాద్, డిసెంబరు 01 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## తెలంగాణలో మళ్లీ...
# ముందస్తు సంకేతాలు!

### ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వాధినేతల చర్యలు.. పాదయాత్రలతో విపక్షాల దూకుడు



తెలంగాణలో అప్పుడే ఎన్నికల మూడ్ కనిపిస్తోంది. రాజకీయ పార్టీల హడావిడి, ప్రభుత్వ విభాగాల జోరు చూస్తుంటే అసెంబ్లీ ఎన్నికల దిశగా అడుగులు పడుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది. విపక్షాలు పాదయాత్రలు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. అదేసమయంలో ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాల అమలును వేగవంతం చేస్తోంది. ఫ్లాగ్ షిప్ పథకాల పనులను పట్టాలెక్కిస్తోంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో మూడు ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో పాల్గొన బోతున్నారు. మరోవైపు తెలంగాణలో పాగా వేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్న భారతీయ జనతా పార్టీ దూకుడును కొనసాగిస్తోంది. మునుగోడులో జస్ట్ మిస్సయిన గెలుపును వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖాయం చేసుకుంటామని కమలనాథులు ఢంకా బజాయించి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోను కాస్త దూకుడు కనిపిస్తున్నా.. అక్కడ లుకలుకలు హస్తిన దాకా వెళ్ళి టీపీసీసీ ప్రెసిడెంటుకు ఎంబర్రాస్సింగ్‌గా మారాయి. ఇంకోవైపు తమ ప్రాబల్యాన్ని కూడా చాటుకునేందుకు యత్నిస్తున్న వామపక్షాలు, వైఎస్ఆర్‌టీపీ, బీఎస్పీ లాంటి పార్టీలు సైతం తమతమ కార్యక్రమాలను ముమ్మరం చేశాయి.

**పాదయాత్రల్లో ఉద్రిక్తత**

గత రెండు, మూడు రోజులుగా బండి సంజయ్ కుమార్, వైఎస్ షర్మిలల పాదయాత్రలు తెలంగాణలో కలకలం రేపాయి. మతపరమైన ఘర్షణలతో సున్నితమైన ప్రాంతంగా ముద్రపడిన నిర్మల్ జిల్లా భైంసా నుంచి అయిదో విడత పాదయాత్రకు బండి సంజయ్ కుమార్ సమాయత్తం అవడం.. దానికి పోలీసులు అనుమతి నిరాకరించి, **(మిగతా 2లో..)**

## పూలే, అంబేద్కర్‌లకు నిజమైన నివాళి..
# బహుజన రాజ్యాధికారం సాధించడమే
### అంబేద్కర్ టివి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జెబి రాజు



గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి ): 85 శాతం గా ఉన్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బీసీలు, ఎస్సీ, ఎస్టీ లు రాజ్యాధికారం సాధించిన నాడే పూలే, అంబేద్కర్ కలలు సాకారం అయినట్లు అని అంబేద్కర్ టివి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జెబి రాజు పేర్కొన్నారు. బుదవారం రోజు గుంటూరు లోని ఏసి కాలేజ్ ఆఫ్ లా కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన రాష్ట్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జెబి రాజు మాట్లాడుతూ నేడు మనమందరం ఎమ్మెల్యే, ఎంఎల్, ఐఎఎస్,ఐపిసి పదవులు పొందుతున్నామంటే బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాట ఫలితమే అన్నారు..కానీ నేడు దానికి భిన్నంగా వ్యవస్థ లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.గాంధీ కంటే మహాత్ముడు ముందు ఉన్నాడంటే మహాత్మా జ్యోతరావు పూలే ఒక్కడే అని అన్నారు.కొన్ని వేల సంత్సరాలపాటు చదువు లేదు..చదువు అనే వెలుగు ను చూపించిన మొదటి వ్యక్తి పూలే మహానుభావుడే అన్నారు.ఇలాంటి పరిస్థతుల నేపథ్యం లో పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను జై భీం అనే పేరు తో స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం ను సాధించాల్సిన కర్తవ్యం మన ముందు ఉంది.ఈ దేశంలో సామాజిక,రాజకీయ,ఆర్థిక అసమానతల తొలగి, న్యాయం జరగాలంటే ఉద్యమం చేయాల్సిందే అని ఉద్ఘాటించారు.74 స్వతంత్ర భారత దేశంలో సమ న్యాయం యెక్కడ ఉంది అని ప్రశ్నించారు. అంబేద్కర్ మన రాజ్యాంగం లో ఏమి రాశాడో..బహుజనులు అధికారం లోకి వచ్చినపుడు మాత్రమే పూలే, అంబెడ్కర్ కన్న కలలు సాధ్యమవుతుందని తెలిపారు. **(మిగతా 3లో..)**



## 9న మెట్రో రైల్ రెండో దశ పనులకు శంకుస్థాపన.. మంత్రి కేటీఆర్ సమీక్ష



హైదరాబాద్ : మెట్రో రైల్ విస్తరణ పనుల శంకుస్థాపన ఏర్పాట్లపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశానికి మంత్రులు మహముద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. డిసెంబర్ 9వ తేదీన మెట్రో రైల్ రెండో దశ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంపై చర్చించారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి మెట్రో కారిడార్ దోహదపడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. శంకుస్థాపన ప్రాంతంలో రెండు రోజుల్లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రేపు మంత్రులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేయాలని కేటీఆర్ సూచించారు. మైండ్‌స్పేస్ జంక్షన్ వద్దగల రాయదుర్గం మెట్రో టర్మినల్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ మార్గాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో వెల్లడించిన విషయం విదితమే. మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి డిసెంబర్ 9వ తేదీన సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. మైండ్‌స్పేస్ జంక్షన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో 31 కి.మీ. పొడవున రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్టు తెలిపారు.

## యాదగిరిగుట్టలో 100 పడకల ప్రభుత్వ దవాఖాన మంజూరు



హైదరాబాద్ : యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆస్పత్రిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆస్పత్రిగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వైద్యా విధాన పరిషత్ బుధవారం జీవో జారీ చేసింది. ఏరియా ఆస్పత్రి నిర్మాణానికి రూ. 45.79 కోట్ల నిధులు కేటాయించారు. దీంతో పాటు ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 13 ప్రాథమిక ఉప కేంద్రాలను మంజూరు చేసింది ప్రభుత్వం. ఒక్కో ఆస్పత్రి నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు : విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో ప్రస్తుతం యాదాద్రి ఆలయానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి తెలిపారు. తిరుపతి స్థాయిలో భారీ సంఖ్యలో భక్తులు స్వయంభువులను దర్శించుకుంటున్నారు. ఈ తరుణంలో పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 6 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆస్పత్రిగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు గొంగిడి సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆఫ్ఘనిస్తాన్ మదర్సాలో బాంబు పేలుడు.. 16 మంది మృతి



ఆఫ్ఘనిస్తాన్:ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐబక్ నగరంలో ఉన్న ఒక మదర్సాలో బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 16 మంది మృతిచెందగా, 24 మందికి గాయాలయ్యాయి. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువమంది పిల్లలు, సామాన్య ప్రజలే ఉన్నట్లు తెలుస్తోంది. తాలిబన్? ప్రభుత్వానికి చెందిన ఒక అధికారి ఈ దాడి ఘటనను ధ్రువీకరించారు. అయితే మృతుల సంఖ్యపై స్పష్టమైన ప్రకటన చేయలేదు.దాడికి బాధ్యులను గుర్తించే పనిలోనే ఉన్నామని ఆఫ్ఘనిస్తాన్? హోంశాఖ అధికార ప్రతినిధి అబ్దుల్? నాఫయ్? టాకోర్? తెలిపారు. మృతుల సంఖ్యను తగ్గించిచూపే ప్రయత్నంలో భాగంగా.. కేవలం 10 మందే చనిపోయారని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా ఈ దాడికి బాధ్యులమని ప్రకటించుకోలేదు.



## నేడు రాజ్ భవన్ కి వైఎస్ షర్మిల

హైదరాబాద్ :వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం రాజ్ భవన్ కి వెళ్లనున్నారు. ఉదయం 11.30 గంటలకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తో భేటీ కానున్నారు. తన అరెస్ట్ సహా టీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసులు జరిపిన దాడులపై గవర్నర్ కు వివరించనున్నారు. అలాగే తన పాదయాత్రకు సంబంధించిన విషయాలను చర్చించే అవకాశం ఉంది. వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల అరెస్ట్ సహా అందుకు దారి తీసిన పరిణామాలపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆందోళన వ్యక్తంచేశారు. షర్మిల భద్రత, ఆరోగ్య పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిల లోపల ఉండగా, కారును లాక్కుంటూ తీసుకెళ్లిన దృశ్యాలు కలవరపెట్టినట్లు చెప్పారు. రాజకీయ నేపథ్యం, భావజాలం ఏదైనా కావచ్చు.. మహిళా నాయకులు, మహిళా కార్యకర్తల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సిన అవసరముందని గవర్నర్ స్పష్టం చేశారు.

## చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ: బండి సంజయ్



ఆదిలాబాద్ :కేసీఆర్... అసెంబ్లీలో చెంపలేసుకో అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ, కోతలెక్కువ అని కామెంట్ చేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం కేసీఆర్ కుటుంబసభ్యులు కొట్లాడుతున్నరు తప్ప మన రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రం ఆలోచిస్తలేరన్నారు. ఇక్కడ రోడ్లు లేవని, మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదని ఆరోపించారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్లిస్తనన్న ముఖ్యమంత్రి.. ఇక్కడ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని మాగావ్ గ్రామంలో మాత్రం నీళ్లు రాలేదన్నారు. అవసరమైతే ఇక్కడికొచ్చి చూడు కేసీఆర్ అని సవాల్ విసిరారు. రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని, డబుల్ బెడ్రూంలు కూడా రాలేదని ఆరోపించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలేనని విమర్శించారు. మోడీ గారు ప్రధాని ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రానికి దాదాపు రూ.4వేల కోట్లు ఇచ్చారని బండి సంజయ్ చెప్పారు. దాన్ని కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి కోతలు కోస్తున్నారన్నారు. జాగున్నోళ్ళకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తనన్న కేసీఆర్.. ఇప్పటివరకు ఎవరికి ఇచ్చాడో, ఎక్కడ ఇచ్చాడో తెలియదని ఎద్దేవా చేశారు. మళ్లీ ఇప్పుడేమో జాగున్నోళ్లకు రూ.3లక్షలు ఇస్తమంటున్నడని.. దీన్ని మళ్లీ నమ్ముతమా అని ప్రశ్నించారు. ఒకసారి రూ.3 లక్షలంటడు, మరొకసారి రూ.5 లక్షలంటడని, ఏమిచ్చినా అవి కేంద్రం నుంచి ఇచ్చేదేనని, అవి కూడా దారి మళ్లించిండని ఆరోపించారు. మహారాష్ట్రలో దసరా ఒక్కరోజునే లక్షల ఇళ్లకు గృహ ప్రవేశం చేయించిన ఘనత బీజేపీదేనని గర్వంగా చెప్పారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బి.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: డిసిసిబి చైర్మన్ భోజరెడ్డి



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : డిసిసిబి బ్యాంక్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్ భోజ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న డిసిసిబి బ్యాంక్ నిర్మాణ పనులను ఆసిఫాబాద్ పిఏసిఎస్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయనను ఆసిఫాబాద్ పిఏసిఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, వైస్ చైర్మన్ ప్రహల్లాద్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డిస్టిక్ డైరెక్టర్లు పరమేశ్వర్, పురుషోత్తం యాదవ్, వాకిడి పిఏసిఎస్ చైర్మన్ పెంటయ్య, సీఈఓ ఓజ్జల రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు: ఎంవిఐ రాహుల్ కుమార్



జన్నారం, నవంబర్ 30, ప్రజాపాలన: మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని బుధవారం మోటార్ వెహీల్ ఇన్స్ పెక్టర్ రాహుల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వాహనాలు తనిఖీ చేసి ధృవపత్రలు లేని వాహనాలను తనిఖీ చేసి సిజ్ చేసి స్థానిక పోలిస్ స్టేషను కు తరలించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పనిసరి అయన తెలిపారు. అదేవిధంగా మోటర్ సైకిల్ వాహనదారులు రోడ్డు పై ప్రయానించేటప్పుడు హెల్మెట్ దరించాలని పేర్కొన్నారు. త్వరలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## కరీంపేట గ్రామం లో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



శంకరపట్నం నవంబరు 30 ప్రజాపాలన రిపోర్టర్ :శంకరపట్నం మండలం కరీంపేట గ్రామములో ఈ రోజు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల చివరి రోజున ఒక్కో గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, సమాజంలోని అంటరానితనం అస్పృశ్యత నిర్మూలించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఇలాంటి సమస్యలు ఎవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం సహపంక్తి బోజనంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షుడు గొట్టె అర్జున్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఇంచార్జి మెరుగు శ్రీనివాస్, నాయకులు, గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారుడు మహేందర్ రెడ్డిని సన్మానించిన డాక్టర్ సంతోష్ సింగ్



బెల్లంపల్లి నవంబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి: సీనియర్ వెటరన్ అథ్లెటిక్ క్రీడాకారుడు మహేందర్ రెడ్డి (63) అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన సందర్భంగా స్థానిక డాక్టర్ సంతోష్ సింగ్ ఆయన్ను మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూమంచిర్యాల జిల్లా భీమిని మండలానికి చెందిన మహేందర్ రెడ్డి డిసెంబర్ 3 న మలేషియాలో జరగబోయే అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనబోతున్నాడని,అంతర్జాతీయ క్రీడల్లో విజయకేతనం ఎగురవేయాలని, మంచిర్యాల జిల్లాకు, బెల్లంపల్లికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ సేన ,ఉష శ్రీ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ చారిత్రక అవసరం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




వికారాబాద్ బ్యూరో 30 నవంబర్ ప్రజా పాలన : బహుజన్ సమాజ్ పార్టీ చారిత్రక అవసరమని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆధిపత్య వర్గాల పాలనను విముక్తి చేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర సమన్వయకర్త చంద్రశేఖర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ యాదవ్ లు బిఎస్ పి జిల్లా అధ్యక్షుడు గొర్ల కాడి క్రాంతి కుమార్ అధ్యక్షతన అసెంబ్లీ ఇంచార్జ్ పెద్ది అంజయ్యతో కలిసి పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకుముందు ఆలంపల్లి దర్గా సమీపంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు జిల్లా పరిధిలోని బీఎస్పీ ముఖ్య కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆలంపల్లి దర్గాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంతకుముందు బీఎస్పీ కార్యకర్తలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో ఆలంపల్లి దర్గా నుండి ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలోనే బిఎస్పీ కార్యాలయం వరకు డిజె సౌండ్ కు అనుకూలంగా యువ బీఎస్పీ కార్యకర్తలు నృత్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ ర్యాలీలో బీఎస్పీ ఎన్నికల గుర్తు ఏనుగు బొమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య వర్గాల ఆధ్వర్యంలో పాలన కొనసాగుతున్నవని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న ఆధిపత్య వర్గాలను సాగనంపాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాలను బాగు పరచాలని లక్ష్యం కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి పార్టీలకు లేదని ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి 103వ సవరణ బిల్లు చేసి అగ్రవర్ణాల రిజర్వేషన్లను 8 శాతం ఉన్న వాటిని 10 శాతానికి పెంచిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీసీలు 50 శాతం ఉన్నవారికి ఎందుకు 27 శాతం రేషన్లు పెంచరని ప్రశ్నించారు. ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం 81 శాతం, జార?ండ్ ప్రభుత్వం 77 శాతం, తమిళనాడు ప్రభుత్వం 69 శాతం బిసిలకు రిజర్వేషన్లు పెంచగలిగినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పెంచదని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇ. అరుణ్, వికారాబాద్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ రంజోలి నరసమ్మ, జిల్లా ఇన్చార్జి యాదగిరి యాదవ్ తాండూర్ పరిగి కొడంగల్ వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు వివిధ మండలాల బిఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో మళ్లీ...

# ముందస్తు సంకేతాలు!

**(మొదటిపేజీ తరువాయి)**
ఆయన్ను గృహనిర్బంధం చేయడంతో కలకలం మొదలైంది. దాంతో బీజేపీ నేతలు భైంసా బహిరంగ సభతోపాటు పాదయాత్రకు అనుమతించాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. షరతులతో కూడిన అనుమతి పొందారు. దాంతో నవంబర్ 29న బీజేపీ బహిరంగ సభ నిర్వహించింది. నవంబర్ 30వ తేదీ నుంచి బండి సంజయ్ కుమార్ పాదయాత్రను ప్రారంభించారు. మరోవైపు నర్సంపేట సమీపంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలనులో స్థానిక టీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. టీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డిని ఉద్దేశించి షర్మిల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గులాబీ శ్రేణులు ఆమెను అడ్డుకున్నారు. ఆమె వాహనంపై దాడి చేశారు. ఉద్రిక్తత తీవ్రమవడంతో పోలీసులు షర్మిలను అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లోని ఆమె ఇంటికి తరలించారు. ఆ తర్వాతి రోజు అంటే నవంబర్ 29న షర్మిల హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించారు. టీఆర్ఎస్ శ్రేణుల దాడితో డ్యామేజీ అయిన తన కారును ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చూపిస్తానంటూ షర్మిల ప్రగతిభవన్‌కు బయలుదేరారు. సోమాజీగూడ దగ్గర షర్మిల వాహనాన్ని అడ్డుకున్న పోలీసులు ఆమె కారులో వుండగానే దాన్ని ట్రాఫిక్ వాహనానికి టోయ్ చేసి.. సంజీవరెడ్డి నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. షర్మిలను అరెస్టు చేసి.. రిమాండుకు తరలించగా.. కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. అదేసమయంలో తన పాదయాత్రకు అనుమతించాలంటూ షర్మిల కోర్టును ఆశ్రయించి, షరతులతో కూడిన అనుమతి పొందారు. డిసెంబర్ 1 నుంచి షర్మిల పాదయాత్ర కొనసాగనున్నది.

**ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల జోరు**
ఇక ప్రభుత్వాధినేత కేసీఆర్ కూడా ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్లు కనిపిస్తోంది. చిరకాలంగా పెండింగులో వున్న మెట్రో రైల్ రెండో దశకు శంకుస్థాపన చేయాలని కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. డిసెంబర్ 9 ఇందుకు ముహూర్తంగా ఖరారు చేశారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ స్వయంగా ట్వీట్ ద్వారా వెల్లడించారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు దాకా నిర్మాణం కానున్న మెట్రో ఎక్స్‌ప్రెస్ వేను రూ.6,250 కోట్ల వ్యయంతో మూడేళ్ళలో పూర్తి చేస్తామని, కేంద్ర ప్రభుత్వ సాయం లేకుండా పూర్తిగా రాష్ట్ర నిధులతోనే మెట్రో ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తామని కేటీఆర్ వెల్లడించారు. కేవలం మూడేళ్ళలో నిర్మాణం పూర్తి చేయాలన్నది లక్ష్యంగా కనిపిస్తుండగా.. రాయదుర్గం, నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో మెట్రో మార్గ నిర్మాణం సవాళ్ళతో కూడుకున్నదిగా కనిపిస్తోంది. ఇక పాత సచివాలయ భవనాలను నేలమట్టం చేసి, కొత్తగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సెక్రెటేరియట్ భవనాన్ని జనవరి 18న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. నాలుగేళ్ళ క్రితం ప్రారంభమైన సచివాలయ నిర్మాణం ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. ఇంకా 50 రోజుల వ్యవధి మాత్రమే వుండడంతో తుది మెరుగులు దిద్దే పనులను వేగవంతం చేయాలని కేసీఆర్ ఇటీవల నిర్మాణ పనులను పరిశీలించిన సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఇక మూడో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహావిష్కరణ. ఫిబ్రవరి నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయడం ద్వారా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధమవుతున్నారు. ఎన్టీఆర్ మార్గ్‌లో ఐమాక్స్ థియేటర్ ప్రక్కన నిర్మాణమవుతున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను ఇటీవల మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి సమీక్షించారు. వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇలా ప్రభుత్వాధినేతలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.

**రేవంత్‌కు అసమ్మతి సెగ**
ఇక తెలంగాణలో మరో ప్రధాన పార్టీ కాంగ్రెస్ పరిస్థితి కాస్త భిన్నంగా వుంది. ఎన్నికల దిశగా టీపీసీసీ వేస్తున్న అడుగులు ఒకడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్న చందంగా కొనసాగుతున్నాయి. టీపీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పలువురు పని విభజన చేస్తూ ఎన్నికల దిశగా అడుగులు వేద్దామనుకున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పార్టీలో లుకలుకలు అడ్డంకిగా మారాయి. రేవంత్ కార్యవర్గం కూర్పుపై పలువురు సీనియర్లు ఫిర్యాదుల పర్వానికి తెరలేపారు. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన నేపథ్యంలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి పెరిగిపోవడం టీ.కాంగ్రెస్‌లో ఆందోళన రేపుతోంది. పార్టీ కీలక నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేణుకా చౌదరి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ తదితరులు నవంబర్ 29న న్యూఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని కలిసి రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలకు పోతున్నారని ఫిర్యాదు చేశారు. తమ సిట్టింగు స్థానం మునుగోడును అధికార టీఆర్ఎస్ పార్టీకి వదిలేసుకున్న తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో నైతికస్థైర్యం కోల్పోకుండా చూసుకుంటూ ఎన్నికల దిశగా అడుగులు వేయాల్సిన రేవంత్ రెడ్డికి పార్టీలో రగులుకుంటున్న అసమ్మతి, అసంతృప్తి అడ్డంకిగా మారుతున్నాయి. ఏదిఏమైనా తెలంగాణలో ప్రధాన పార్టీల చర్యలను చూస్తుంటే 2023 తొలి నాళ్ళలోనే ఎన్నికలు జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 30 నవంబర్ ప్రజాపాలన : బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... సెప్టెంబర్ నెలాఖరు లోపు వ్యవసాయ రుణాల కింద 3440 కోట్ల రూపాయలు రుణాలు అందించే లక్ష్యం కాగా 1075 కోట్ల రుణాలు అందించి 31% రుణాలను ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. చిన్న, సూక్ష్మ , మధ్య తరహా పరిశ్రమలకు 1016 రుణాలు అందించే లక్ష్యం కాగా 245 కోట్ల రుణాలు ఇచ్చి 24% లక్ష్యానికి చేరుకోవడం జరిగిందని అని అన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు 1237 కోట్ల రుణాలను అందించవలసి ఉండగా 65 కోట్లు అందించి ఐదు శాతం లక్ష్యాన్ని సాధించిందని అన్నారు. మొత్తం ప్రాధాన్యతా రంగాలకు 5692 కోట్ల రుణాల లక్ష్యం కాగా 1385 కోట్ల రుణాలు అందించి 24% సాధించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు 952 కోట్ల రుణాల లక్ష్యం కాగా 430 కోట్ల రుణాలు అందించి 43% లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లా మొత్తం క్రెడిట్ ప్లాన్ ప్రకారం 6644 కోట్ల రుణాల లక్ష్యం కాగా ఇప్పటివరకు ఒక్క 1815 కోట్లు అందించి 27% లక్ష్యానికి చేరుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. సెప్టెంబర్ మాసాంత్రం వరకు గృహ నిర్మాణానికి 80 కోట్లు, ఖరీఫ్ పంట రుణాలకు 855 కోట్ల రుణాలు అందించడం జరిగింది. అదేవిధంగా స్వయం సహాయ సంఘాలకు 538 కోట్ల రుణాలు అందించే లక్ష్యం కాగా ఇప్పటివరకు 293 కోట్ల రుణాలు అందించి 54 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను జిల్లాకు 6362 కోట్ల రూపాయల క్రెడిట్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొందరు బ్యాంకర్లు లక్ష్యాలను అధిగమించడంలో వెనుకబడి ఉన్నారని, బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించి లక్ష్యాలను అధిగమించాలని ఆమె తెలిపారు. వివిధ సంక్షేమ శాఖల లబ్ధిదారులకు 2014- 15 నుండి 2017-18 వరకు ఎస్సీ , ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల లబ్ధిదారులకు సంబంధించిన పెండింగ్ యునిలను అందించేందుకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వ్యాపారి నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలి : అదన కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. డిజిటల్ తెలంగాణలో భాగంగా జిల్లాలో ప్రతి వ్యాపారి నగదు రహిత లావాదేవీలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి వ్యాపారి వివరాలు సేకరించి డిజిటల్ విధానంలో లావాదేవీలు నిర్వహించే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు తమ పరిధిలోని గ్రామ కార్యదర్శుల సేవలను తీసుకుని డిసెంబర్ 6వ తేదీలోపు వివరాలను సేకరించి బ్యాంకర్లకు సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 2023-24 రుణ ప్రణాళిక బుక్ లెట్ ను కలెక్టర్ బ్యాంకర్లు, అధికారులతో తో కలిసి ఆవిష్కరించారు. బ్యాంకర్ల సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, ఆర్బిఐ ఎల్డిఓ తేజ్ దీపు బహిర, నాబార్డ్ ప్రవీణ్ కుమార్ ఎండిసిసిబి సిఈఓ లక్ష్మయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సయ్యద్ యూసుఫ్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రీ రామకృష్ణ, ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ సుభాష్, డి టి డబ్ల్యు కోటాజి , ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్ , మైనార్టీ సంక్షేమ అధికారి సుధారాణి, డిపిఓ మల్లారెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి అనిత లతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భవనిర్మాణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పిట్టల సమ్మయ్య....



శంకరపట్నం నవంబర్ 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన పిట్టల సమ్మయ్యను భవనిర్మాణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి విజయన్ కుర్షియన్, ఉప ప్రదాన కార్యదర్శి మరుగొని ప్రవీణ్ కుమార్ తేలిపారు. కేంద్ర ప్రభుత్వం భవనిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని 26 ఏళ్లుగా పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కరోనా సమయములో పనులు లేక భవనిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడ్డారన్నారు రాజమండ్రిలో నవంబర్ 26 నుండి 28 వరకు జాతీయ మహాసభలు జరిగాయి అన్నారు ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పిట్టల సమ్మేను జాతీయ కౌన్సిల్ నియామకం చేసిందన్నారు తనని నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకులు రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ ,కరీంనగర్ జిల్లా నాయకులు సమ్మయ్య, బుచ్చన్న యాదవు లకు కృతజ్ఞతలు చెప్పారు.

# కంటి వెలుగులో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు

### జిల్లా వైద్య అధికారి పాల్వాన్ కుమార్



వికారాబాద్ బ్యూరో 30 నవంబర్ ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమంలో పని చేయుటకు అవుట్సోర్సింగ్ పద్ధతిన పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ పోస్టులకు డిసెంబర్,05 న ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి పాల్వాన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ కు గాను 2 సంవత్సరాములా డిఓఏ/డిఓఎం కోర్సు పూర్తి చేసి, తెలంగాణ పారామెడికల్ బోర్డు లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి ఉండాలని అన్నారు. పారితోషికం నెలకు రూ.30,000 లు అందించడం జరుగుతుందని తెలియజేసినారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్ లతో డిసెంబర్, 05 న ఉదయం10 :00 గంటలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలిని కోరారు.

# ఉప్పల్ డివిజన్లో రూ 72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్



మేడిపల్లి, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ డివిజన్లోని సౌత్ స్వరూప్ నగర్లో పలు అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.సౌత్ స్వరూప్ నగర్లో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.72 లక్షల నిధులను మంజూరు చేయించారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి భూమి పూజ చేశారు.వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో నాలా వైపు ఫెన్సింగ్ ,రిటర్నింగ్ వాల్ ను సైతం నిర్మాణం చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, కృష్ణమాచారి, వేముల వెంకట్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకట్ రెడ్డి, తాటికొండ రమణ ,బాకారం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 14 మంది ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్ల నియామకం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులో 14 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్ ప్రాజెక్టు పరిధిలో ఎస్. యశోద,. కె. కళావతి, జి. విజయ, కాగజ్ నగర్ ప్రాజెక్టు పరిధిలో ఎమ్. మాధవిలత, కె. అనసూర్య, వెంగళ దాస్ రమాదేవి, సిర్పూర్ (టి) ప్రాజెక్టు పరిధిలో ఎమ్. శంకరమ్మ, షేక్ షకీరా బేగం, ఎస్. కె. హసీనా, వాంకిడి ప్రాజెక్టు పరిధిలో నసీం పర్వీన్, బి. కుమారి, మలోత్ లత, సిర్పూర్ ప్రాజెక్ట్ పరిధిలో కనిది కరుణ, జైనురు ప్రాజెక్టు పరిధిలో పల్లె అనిత లను నియమించడం జరిగిందని తెలిపారు. సూపర్వైజర్లుగా నియమితులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## పూలే, అంబేద్కర్‌లకు నిజమైన నివాళి..

# బహుజన రాజ్యాధికారం సాధించడమే









(మొదటి పేజీ తరువాయి)

**పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ**

ఈ దేశంలో కులాల వారీగా జనాభా ప్రాతిపదికన వర్గీకరణ జరిగినప్పుడే సమన్యాయం జరుగుతుందని అందుకోసం పూలే అంబేద్కర్ రాజ్యాంగ సమితి ద్వారానే సాధ్యమవుతుందన్నారు,ఈ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బిసి సామాజిక వర్గం ముఖ్యమంత్రి కావాలనే ఆలోచన అంబేద్కర్ చూచిన ద్వారా పార్స్ పనిచేస్తుందన్నారు.ఈ సమాజంలో జంతువులు వృక్షాలు సంక్రమణ ద్వారా వచ్చిన కొత్త జనరేషన్ కి పేర్లు పెట్టడం జరుగుతుందని. అదే మానవుల్లో కులాంతర వివాహాలు ద్వారా జన్మించిన కొత్త జనరేషన్ కి పేర్లు లేకపోవడం దురదృష్టకర మన్నారు.ఆ విధంగా నూతన జనరేషన్ కి అంబేద్కర్ పూలే రాజ్యాంగ సమితి సమతా కులంగా పేరు పెట్టి ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు.

**పార్స్ ఎపి ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ**

బహుజన రాజ్యాధికారం ఒక్క పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తోనే సాధ్యమన్నారు. బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే పూలే, అంబేద్కర్ ల కలలు సాకారం అయినట్లన్నారు.ఈ దేశంలో కొన్ని కులాలు మాత్రమే పార్లమెంట్ అసెంబ్లీ మెట్లు ఎక్కుతున్నారని అత్యధిక జనాభా కలిగినటువంటి వర్గాలు ప్రజలు చట్టసభల్లో భాగస్వామ్యులు కావాలని ఈ దేశ బహుజనులకు పిలుపునిచ్చారు.

**పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు మాట్లాడుతూ**

బహుజనుల్లో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అందుకోసం పూలే అంబేడ్కర్ రాజ్యాంగ సమితి ఆదిశగా పనిచేస్తుందని అన్నారు. విద్యా ఉపాధి చట్టసభల్లో సమన్యాయం కోసం మూడు విభాగాలు ఏర్పాటు చేసి పార్స్ పనిచేస్తుందన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్స్ ఆంధ్రప్రదేశ్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేస్తుందన్నారు

**పార్స్ స్టేట్ కోశాధికారి గురజాల శ్రీనివానరావు మాట్లాడుతూ**

పార్స్ ఆశయమైన యమ్.ఎ. యమ్..లోభాగంగా బహుజన రాజ్యాధికార సాధనలోఅందరం ముందుగా సభ్యత్వం తీసుకోవాలని తెలియచేసారు. విజయవాడ లో జరిగిన పార్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులు సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ కమిటీ లో మనం నాయకులుగానియమింప బడిన వారందరూ ముందుగా పార్స్‌లో సభ్యత్వం పొందాలని తద్వారా మనం మనపార్స్ లో నాయకులుగా వుండి అనేక మందినాయకులను తయారు చేయుటకు అవకాశం వుంటుందని,కాబట్టి అందరూ మొదటి గాతప్పనిసరిగా పార్స్ లో సభ్యత్వం తీసుకోవాలనిపిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో పార్స్ జాతీయ అధ్యక్షులు. జె.బి.రాజు, జాతీయ కన్వీనర్. డాక్టర్ కటికల .శివభాగ్యారావు,రాష్ట్ర ఇంచార్జి గూడూరి.సీతామహాలక్ష్మి,రాష్ట్ర కో ఆర్డినేటర్. నమ్మి.అప్పారావు.రాష్ట్ర ఉపాధ్యక్షులు. రత్నశ్రీ రాష్ట్ర కార్యదర్శి. పిల్లి.రాజు.రాష్ట్ర మీడియా ఇన్ చార్జ్. గురజాల శ్రీనివాసరావు,. పార్స్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకుడు మేకల.సుబ్బారావు,కార్మిక సంఘ నాయకులు ప్రకాశరావు,కాగితం, వరప్రసాద్సువార్తవాణి డైరక్టర్ పిల్లి.శ్యామ్ ప్రసాద్న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కాశిమాల. విజయకుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దానాగౌడ్ రేపూడి.దోర్కావాణి,పూనూరి కృష్ణ కుమారి, పిడతల.రమాదేవి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ధరణి చిక్కులు తప్పని అన్నదాత గోస

చేవెళ్ల,నవంబర్30, (ప్రజాపాలన) :చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రైతు పోరు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వసంతం మాట్లాడుతూ రైతులో ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం ధరణి పోర్టల్ల్ ను తీసుకొచ్చి లక్షలాది రూపాయలు రెవెన్యూ అధికారుల ద్వారా వసూలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ధరణి పోటోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోటాలను రద్దు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్నా కార్యక్రమం కోఆర్డినేటర్ జోష్నా శివారెడ్డి , డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, పీసీసీ కార్యదర్శులు ఉదయ్ మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మధుసూదన్ గుప్తా, డి సి సి ప్రధాన కార్యదర్శి లు యాలాల మహేశ్వర్ రెడ్డి, భార్గవరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశామొల్ల ఆంజనేయులు కోట రాజు గౌడ్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, శంకర్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మానేయ, షాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమేల సొసైటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మొయినాబాద్ సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు మధు, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు పెంటారెడ్డి, మైనారిటీ సెల్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు శమియుదిన్ , చేవెళ్ల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, షాబాద్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అశ్విని,ఎంపిటిసి సభ్యులు సురంగల్ రామ్ రెడ్డి, అందాపూర్ ఎంపిటిసి సామ రవీందర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, మండల పార్టీ నాయకులు ఇబ్రహీం పల్లి మల్లేష్ ,సత్యనారాయణ, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి హనీఫ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బి శ్రీనివాస్, ఉ రెళ్ళ దేవేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, మండల పార్టీ కార్యదర్శి ఖదీర్, పోతుగల్ రవీందర్ నాయక్, కొండకల్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.







# ఆన్లైన్ శిక్షణ ను ప్రారంభించిన క్వాలిటీ థాట్స్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించే నిమిత్తం ఆన్లైన్ శిక్షణ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు క్వాలిటీ థాట్స్ సంస్థ సి ఈ ఓ రమణ భూపతి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆన్లైన్ కోర్సుల కు సంబంధించిన బ్రోచర్ ను సంస్థ చీఫ్ ట్రైనింగ్ ఆఫీసర్ కాజా ఇబ్రహిం, అనిరుద్, ప్రియాంకలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి స్థానికంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లేని ప్రాంతాల నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇంజనీరింగ్, డిగ్రీ పూర్తి చేసిన యువతతో పాటు ప్రస్తుతం ఆయా కోర్సులు చదువుతున్న వారు కూడా తమ ఆన్లైన్ శిక్షణ లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. సుమారు 30 రకాల కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ వెబ్ సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

Sub-అసెంబ్లీ నియోజక వర్గం ఓనర్-Reg

అంబేడ్కర్ టీవీ ఛానల్‌లో ఒక నియోజక వర్గానికి ఓనర్ కావాలి అంటే 100 మందితో ఒక్కొక్కరు 20వేల రూపాయల చొప్పున షేర్స్ తీసుకొనేటట్లు చేయగలిగితే వారిని అసెంబ్లీ ఓనర్‌గా ప్రకటించబడును. వారి షేర్స్ 5 సంవత్సరములకు Double అవుతుందని హామీ ఇస్తూ ఒప్పంద పత్రం ఇస్తున్నాం. ఆ నియోజకవర్గ వార్తలపై హక్కులు Free గా ఇస్తున్నాము.

ఈదేశం బాగుండాలని కోరుకొనే అన్ని కులాలు వారు అర్హులే.

అంబేడ్కర్ ఆశయం నెరవేర్చటమే మా ధ్యేయం .

మీరు కూడా ఓనర్ కండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేరుద్దాం?..

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 01, డిసెంబరు 2022

## పాలకుల పాశుపతాస్త్రం ఈడీ


ఒకదేశం విజయవంతమవుతుందో, విఫలమవుతుందో ఆ దేశంలోని సంస్థల నాణ్యత నిర్ధారిస్తుందని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు దరాన్ ఆసెమొగ్లు, జేమ్స్ రాబిన్సన్ తమ పుస్తకం 'దేశాలు ఎందుకు విఫలమవుతాయి?' (వై నేషన్స్ ఫెయిల్)లో రాశారు. సంస్థలు, వ్యవస్థలు మాత్రమే ఒక దేశ అభివృద్ధి సూచికలని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తెలియనిది కాదు. నీతి ఆయోగ్ను ఏర్పర్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒకప్పుడు పెట్టుబడి, శ్రమశక్తిపై అభివృద్ధి ఆధారపడి ఉండేది, కాని ఇవాళ సంస్థల నాణ్యత, ఆలోచనలపై అభివృద్ధి ఆధారపడి ఉన్న'దని అన్నారు. ఎనిమిది సంవత్సరాల మోదీ పాలనను సమీక్షిస్తే నీతి ఆయోగ్ తో పాటు అనేక సంస్థల నాణ్యత పెరిగిందా, లేక దిగజారిందా, తన నాణ్యత, ఆలోచనల ద్వారా ఈ సంస్థలు దేశ అభివృద్ధికి దోహదం చేశాయా అన్న ఆత్మ విమర్శ చేసుకోవాల్సి ఉన్నది. 2022 కల్లా దేశంలో పేదరికం, మురికి, అవినీతి, కులతత్వం, మతతత్వం మటుమాయమవుతాయని 2017లో పదవీ బాధ్యతలు చేపట్టిన నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ విజన్ డాక్యుమెంట్ను విడుదల చేస్తూ చెప్పారు. కాని ఒక రోజు ఆయన ఉన్నట్లుండి ఎలాంటి కారణాలు చెప్పకుండా రాజీనామా చేశారు. గత ఎనిమిదేళ్లలో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్లు ముగ్గురు మారారు. కానీ నీతి ఆయోగ్ మూలంగా దేశానికి ఏ ప్రయోజనం కలిగిందో సంతృప్తికరంగా ఎవరూ చెప్పలేకపోతున్నారు. నీతి ఆయోగ్ తన లక్ష్యాల్లో ఒకటిగా చెప్పుకున్న సహకార సమాఖ్య విధానం ఏమాత్రం అమలు కావడం లేదని అనేక ప్రాంతీయ పార్టీల నేతలు తరుచూ విమర్శిస్తునే ఉన్నారు. నీతి ఆయోగ్ మాత్రమే కాదు, దేశంలో అనేక సంస్థల పనితీరు ఇప్పుడు ప్రశ్నార్థకమవుతోంది. ఇటీవల అరుణ్ గోయెల్ అనే అధికారిని ఆగమేఘాలపై ఒకే రోజు స్వచ్ఛంద పదవీవిరమణ చేయించి అదే రోజు ఆయనను ఎన్నికల కమిషనర్గా నియమించిన తీరును సుప్రీంకోర్టు గత వారం ప్రశ్నించింది. ఏ ప్రాతిపదికపై ఆయనను మెరుపు వేగంతో ఎన్నికల కమిషనర్గా నియమించారని సుప్రీంకోర్టు రాజ్యాంగ బెంచ్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ డైరెక్టర్గా సంజయ్ కుమార్ మిశ్రాను పదవీవిరమణ అనంతరం కూడా కొనసాగిస్తున్న తీరుపై కూడా సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతోంది. తన లక్ష్యాలకు తగ్గట్లు పనిచేస్తున్న సంజయ్ కుమార్ మిశ్రాను ఈడీ డైరెక్టర్గా కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం ఏ నిబంధననైనా ప్రక్కన పెట్టేందుకు సిద్ధపడిందన్న విషయం స్పష్టం అయింది. నిజానికి గత ఏడాదే మిశ్రా పదవీకాలం పూర్తయింది. అయినప్పటికీ ఆర్డినెన్స్ చేసి మరీ ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్లో ఉన్నదని తెలిసీ ఆయన పదవీకాలాన్ని ఇటీవల మరో ఏడాది పొడిగించారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పటి నుంచీ ఆర్థిక నేరాలు సహజంగానే పెరుగుతున్నాయి. వేల కోట్ల విలువైన మనీలాండరింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఉగ్రవాదులు, వైట్ కాలర్ క్రిమినల్స్కు సంబంధించి కేసులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. డిజిటల్ విప్లవం వచ్చిన తర్వాత ఆర్థిక నేరాలకు సరిహద్దులు లేకుండా పోయాయి. ఆర్థిక నేరస్థులను కటకటాల వెనక్కి నెడతామన్న హామీతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ తరుచూ ఈ విషయంలో ఉత్తేజకరమైన ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు కాని ఆచరణలో ఆర్థిక నేరాలకు పాల్పడి శిక్షపడ్డ వారి సంఖ్య తక్కువే. ఆర్థిక నేరాలను విచారించి, శిక్షించే సంస్థలను ప్రతిపక్షాలను, రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకే ప్రధానంగా ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలను మోదీ ఎదుర్కొంటున్నారు. ప్రధానమంత్రి ఈడీకి ఇచ్చినంత ప్రాధాన్యత మరే సంస్థకూ ఇవ్వడం లేదు. ఆగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్ల ముడుపుల కేసు నంచి విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ వంటివారి కేసుల వరకు ఈడీ వద్ద ఎన్నో కేసులు పేరుకుపోయాయి. అయితే వీటన్నిటికన్నా అత్యధిక ప్రాధాన్యత రాజకీయ కేసులకే ఈడీ ఇస్తున్నట్లు కనపడుతోంది. గత వారం శివసేన నేత సంజయ్ రౌత్కు బెయిల్ మంజూరు చేసిన ముంబైలోని 'మనీలాండరింగ్ నిరోధక చట్టం' (పిఎంఎల్ఏ) క్రింద కేసులు విచారించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంజి దేశ్ పాండే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. సంజయ్ రౌత్ను మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేయడం అక్రమమని, ఆయన హక్కుల్ని కాలరాశారని, అన్యాయంగా ఆయనను కక్ష సాధింపుతో వేటాడుతున్నారని ముంబై ప్రత్యేక కోర్టే వ్యాఖ్యానించింది, నిజానికి ఒక ప్రభుత్వ ఇళ్ల కాలనీ అభివృద్ధికి సంబంధించిన కేసులో వేయి కోట్లకు పైగా మోసాలు చేసిన ప్రధాన నిందితులైన రియల్ ఎస్టేట్ యజమానులు రాకేశ్, సారంగ్ వాధ్వాన్లను ఈడీ ఇప్పటివరకూ అరెస్టు చేయనే లేదని వారి నుంచి సంజయ్ రౌత్ సహచరుడు ప్రవీణ్ రౌత్ ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణపై మాత్రం వేగంగా వ్యవహరించారని కోర్టు ఎత్తిచూపింది. ప్రవీణ్ రౌత్ను ఒక సివిల్ వివాదంలో అరెస్టు చేస్తే సంజయ్ రౌత్ను అకారణంగా అరెస్టు చేశారని కోర్టు స్పష్టం చేసింది. పిఎంఎల్ఏ సెక్షన్ 19 క్రింద వారిని అరెస్టు చేయడానికి కారణాలే లేవని, సివిల్ వివాదంలో ఈడీ ఎలా అరెస్టు చేస్తుందని కోర్టు ప్రశ్నించింది. కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడంలో చూపినంత ఉత్సాహం ఈడీ విచారణను పూర్తి చేయడంలో చూపడం లేదని ముంబై మనీలాండరింగ్ ప్రత్యేక కోర్టే వ్యాఖ్యానించడం గమనార్హం. 2008లో పిఎంఎల్ఏ క్రింద నమోదైన తొలి కేసుకు సంబంధించి ఇంతవరకూ ఆరోపణలనే ఖరారు చేయలేకపోయామని కోర్టు తెలిపింది. 2008 నుంచి 2022 వరకు ఈడీ పిఎంఎల్ఏ క్రింద ముంబై ప్రత్యేక కోర్టులో దాదాపు 80 కేసులు దాఖలుచేస్తే కేవలం మూడు కేసులే పరిష్కారమయ్యాయి. ఈ మూడు కేసుల్లో కూడా నిందితులపై ఎలాంటి సాక్ష్యాలు లేవని వదిలేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పర్చిననాటి నుంచీ ఒక్కకేసులో కూడా ఈడీ సాక్ష్యాలను నమోదు చేయలేకపోయిందని, అందువల్ల ఒక్క తీర్పు కూడా వెలువడలేదని కోర్టు తెలిపింది. డిశ్చార్జి పిటీషన్లకు సమాధానం ఇచ్చేందుకు కూడా ఈడీ ఏడాదిన్నర కాలం తీసుకున్న సందర్భాలున్నాయని డిఫెన్స్ లాయర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ కూడా ప్రజాప్రతినిధులపై ఈడీ, సిబిఐ దాఖలు చేసిన కేసుల దర్యాప్తు, విచారణల విషయంలో జరుగుతున్న జాప్యంపై తీవ్రఆందోళన వ్యక్తం చేశారు. '10, 15 సంవత్సరాలు దాటినా ఛార్జిషీట్లను దాఖలు చేయకపోవడానికి ఎలాంటి కారణాలు చూపడం లేదు, కోట్లాది రూపాయల ఆస్తులను అటాచ్ చేసినంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం లేదు' అని జస్టిస్ రమణ నాడు వ్యాఖ్యానించారు. 2021-22లో అత్యధిక స్థాయిలో 1180 మనీలాండరింగ్, 5,313 విదేశీమారక ద్రవ్య ఉల్లంఘన కేసులను, గత మూడేళ్లలో 11,420 పైగా కేసుల్ని ఈడీ నమోదు చేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్కు చెప్పారు. వీటిలో ఎన్ని విచారణ స్థాయికి చేరుకున్నాయి? తాము వేల సంఖ్యలో దాడులు చేసినా కేవలం 23 మందికే శిక్ష పడిందని ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా అంగీకరించింది. రాజకీయ జోక్యమే అందుకు కారణమా? లేక ఈడీని ప్రభుత్వం కేవలం బూచిగా వాడుకుంటోందా?

# వార్ధా పేరిట మరో వంచన!



గోదావరి బేసిన్లోని ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహెట్టికి ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన 'వార్ధా' బ్యారేజీ డీపీఆర్ను వ్యాప్ కోస్ సంస్థ ఇటీవల తెలంగాణ సర్కారుకు సమర్పించింది. నిపుణులు వద్దని చెబుతున్నా వినకుండా తుమ్మిడిహెట్టిని రద్దుచేసి, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించడం తెలంగాణ భవిష్యత్తుకు గుదిబండగా పరిణమించింది. ప్రారంభించిన మూడో ఏటనే గోదావరి వరదలకు కాళేశ్వరంలో మోటార్లు ధ్వంసమయ్యాయి. నష్టం పాతికకోట్లేనని అధికారులు పైకి చెబుతున్నా, అది వందలకోట్లలో ఉండబోతున్నదని అందరికీ తెలుసు. మహారాష్ట్రతో 148మీ. ఒప్పందం చేసుకుని తుమ్మిడిహెట్టి రద్దుచేసి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి పాలకులు ఇప్పటికే సరిదిద్దరాని తప్పు ఒకటి చేశారు. ఇప్పుడు ప్రాణహిత ఉపనది వార్ధాపై బ్యారేజీ నిర్మిస్తామనే ప్రతిపాదనతో మరో తీవ్రమైన తప్పు చేస్తున్నారు. పంపులు దెబ్బతినడంతో కాళేశ్వరం భవిష్యత్తు ప్రమాదంలో పడింది. కాళేశ్వరం నీళ్ళమీద నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో సుస్థిరంగా తూర్పు ఆదిలాబాద్ జిల్లాలో కొంత భాగానికి, తెలంగాణకు కాళేశ్వరం కంటే మరింత చౌకగా నీరందించేది తుమ్మిడిహెట్టి మాత్రమే. తుమ్మిడిహెట్టి వద్ద కాకుండా వార్ధా ఉపనదిపై బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదన తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు. 'మేం తలపెట్టిన ప్రాజెక్టు కాదు కదా, అక్కడ నిర్మిస్తే పేరు మాకు రాదు కదా' అని, ప్రాణహిత నది అపార గ్రావిటీ నీటి లభ్యతా ప్రయోజనాలను గాలికి వదలడం తెలంగాణ భవిష్యత్తును బలిపెట్టడమే. సాధారణ ఎన్నికలకు కేవలం ఏడాది ముందు వార్ధా బ్యారేజీ అన్నది తూర్పు ఆదిలాబాద్ జిల్లాల ప్రజలను వంచించే ఎన్నికల మాయావి ప్రాజెక్టు మాత్రమే. ప్రాణహిత అనేది వైన్గంగ, వార్ధా అనే రెండు నదుల సంగమం. వార్ధా నదిని చిన్నగంగ అని వైన్గంగను పెద్దగంగ అని అంటారు. వైన్గంగతో పోలిస్తే వార్ధా చాలా చిన్నది. వార్ధా కంటే వైన్గంగ రెండింతలు పెద్దది. ప్రాజెక్టుకు అన్ని విధాల అనువైన స్థలం రెండు నదుల సంగమ ప్రాంతం ప్రాణహిత, అదే తుమ్మిడిహెట్టి. రెండు నదుల సంగమం వల్ల ప్రాణహితలో నీటి లభ్యత భారీగా ఉంటే, అక్కడ ఉన్నంత నీరు వార్ధాలో లభించదు. వైన్గంగను వదిలి వార్ధాపై నిర్మిస్తే, మరో రెండు వార్ధాలకు సమానమైన నీటిని తెలంగాణ కోల్పోతుంది. వార్ధా బ్యారేజీ గేట్లు 36. మిగతా 71గేట్లు వైన్గంగవే. వైన్గంగ, వార్ధా నదుల సంగమ స్థానం 'వై' ఆకారంలో వుంటుంది. రెండు నదుల సంగమం తర్వాత ఏర్పడే ప్రాణహితలో వరదనీరు ప్రతిఏటా మహోధృతితో ప్రవహిస్తుంది. భారీనీరు గ్రావిటీలో లభ్యమయ్యే ప్రధానకారణంతోనే వైన్గంగ వార్ధా నదుల సంగమం తర్వాత ప్రాణహిత ప్రాజెక్టును, 2008లో వ్యాప్కోస్ సర్వే, తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల అధ్యయనం అనంతరం నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తుమ్మిడిహెట్టి వద్ద శంకుస్థాపన చేశారు. ప్రాణహిత ప్రాజెక్టు తూర్పు ఆదిలాబాద్కు మాత్రమే గాక తెలంగాణకు ప్రాణప్రదమైనది. నిపుణుల అంచనా ప్రకారం 90 శాతం గ్రావిటీతో ఏటా ప్రాణహిత నుంచి గోదావరికి 300టియంసిల నీటిని తరలించవచ్చు. కాళేశ్వరంలోనో, ఒక్క వార్ధాలోనో అలా సాధ్యం కాదు. తూర్పు ఆదిలాబాద్ ప్రజల కోపాగ్నిని దారిమళ్లించడానికి గత పంచాయితీ, సాధారణ ఎన్నికల ముందు టీఆర్ఎస్ మొదటి విడత ప్రభుత్వం 'వార్ధా బ్యారేజీ' ప్రతిపాదనను ఒక ఎత్తుగడగా తీసుకొచ్చింది. తాజాగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల సన్నాహంలో భాగంగా మళ్ళీ వార్ధా బ్యారేజీ తెర మీదకు వస్తున్నది. వ్యాప్కోస్ పుట్టలోంచి ఏ డీపీఆర్ కావాలంటే ఆ డీపీఆర్ వస్తుంది. కాళేశ్వరం వలె లక్ష కోట్లు దాటిన డీపీఆర్, వార్ధా వలె వందల కోట్ల డీపీఆర్ ఏదంటే అది ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు వస్తుంది. ఖజానాకు కన్నం వేయడానికి పెద్దలకు డిపిఆర్లు కావాలి. వ్యాప్కోస్కు డబ్బులు కావాలి. ఎవరికీ జవాబుదారీతనం లేదు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి రూ.1918కోట్ల వ్యయం అవుతుంది. 107 గేట్లు ఏర్పాటు చేయాల్సి వస్తుంది. దీనికి బదులుగా వార్ధా నదిపై బ్యారేజీ నిర్మిస్తే రూ.600 నుంచి 700 కోట్ల వ్యయం అవుతుంది, 36 గేట్లు ఏర్పాటుచేస్తే సరిపోతుంది. ఇదీ కేసీఆర్ ప్రభుత్వ వాదన. కానీ, కాళేశ్వరంలో విధ్వంసమైన మోటార్ల మరమ్మత్తు అంచనా ఖర్చు రూ.1125 కోట్లు అంటున్నందున ఇది తుమ్మిడిహెట్టి బ్యారేజి మొత్తం నిర్మాణ ఖర్చులో దాదాపు సగం. అలాగే, కాళేశ్వరం ఒక సంవత్సరం కరెంటు ఖర్చుతో తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు పూర్తవుతుంది. ప్రాణహిత (తుమ్మిడిహెట్టి) ప్రాజెక్టు ఆదిలాబాద్లోని రెండు తూర్పు జిల్లాలకు మాత్రమే నీళ్లు ఇవ్వడం కోసం నిర్మించలేదు. తెలంగాణ రాష్ట్రమంతటికీ సాగు, తాగు, పారిశ్రామిక అవసరాల కోసం నీళ్లు అందించడం ప్రాణహిత ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అంతేకాదు, నాటి ప్రాణహిత%--%చేవెళ్ల ప్రాజెక్టు మొత్తం భాగంలో కరెంటు అవసరంలేని, నిర్మాణవ్యయం తప్ప ఇతరత్రా పైసాఖర్చు లేని పూర్తి గ్రావిటీతో అనుసంధానం చేయడానికి అవకాశం ఉన్న భాగం 71కి.మీ. ప్రాణహిత (148 మీ.), మైలారం (138 మీ.), ఎల్లంపల్లి (148 మీ.) మధ్య 71కి.మీ. గ్రావిటీ. మైలారం వద్ద స్వల్ప ఎత్తిపోతలతో శ్రీపాద ఎల్లంపల్లికి రోజుకు 2 టియంసిల నీటిని తరలించవచ్చు. ప్రాణహిత కాలువ నిర్మాణం 80శాతం పూర్తయింది. గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ తుమ్మిడిహెట్టి కాలువ నిర్మాణంపై రూ.1700కోట్లకు పైగా వెచ్చించింది. వరదకు కాళేశ్వరం విధ్వంసమైన నేపథ్యంలో తుమ్మిడిహెట్టి మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయం కాని, వార్ధా బ్యారేజీ కాదు. కాళేశ్వరం నిర్మాణంలో శతాబ్దాల వరదలను, ఇసుక మేటలను అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైనందునే ఆ ప్రాజెక్టు దెబ్బతిన్నది. పంపింగ్లేని తుమ్మిడిహెట్టి గ్రావిటీలో వరద, ఇసుక మేటల సమస్య వుండదు. ప్రాజెక్టుకు అనువైన స్థలాన్ని రాజకీయాలు నిర్ణయించవు, భూభౌగోళిక పరిస్థితులు నిర్ణయిస్తాయి. ప్రతీ ప్రభుత్వం ఆ ప్రాతిపదికలపైనే నిలబడాలి.

# ఖతర్ కీర్తికిరీటంగా 'ఫిఫా'




క్రీడలు, కళలు కూడ ఒక దేశ ప్రతిష్ఠను పెంపొందించడానికి విశేషంగా తోడ్పడుతాయి. గల్ఫ్ కూటమిలో చిన్న దేశమైన ఖతర్ అత్యంత సమర్థంగా నిర్వహిస్తోన్న ప్రపంచ ఫుట్ బాల్ కప్ పోటీలను చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. క్రికెట్ కంటే అమితంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రేక్షకాదరణ కలిగిన క్రీడగా ఉన్న ఫుట్ బాల్ ప్రపంచ కప్ పోటీలను ఇప్పటి వరకు చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో ఖతర్ నిర్వహిస్తోంది. ప్రపంచ ఫుట్ బాల్ కప్ చరిత్రలో ఇప్పటి వరకు ఈ పోటీలను నిర్వహించిన ఇతర దేశాలకు, ఖతర్ కు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నది. ఇప్పటి వరకు ప్రపంచ కప్ పోటీలకు పెద్ద మొత్తంలో వెచ్చించిన దేశం బ్రెజిల్. 2014లో బ్రెజిల్ 19 బిలియన్ డాలర్లు ఖర్చు చేయగా ఖతర్ మొత్తంగా 300 బిలియన్ డాలర్లకు పైగా వెచ్చిస్తోంది. క్రీడా పోటీల నిర్వహణకు ఈ స్థాయిలో భారీ మొత్తాన్ని వెచ్చిస్తున్న దేశంగా అనితర సాధ్యమైన ఖ్యాతిని ఖతర్ సొంతం చేసుకొంది. ఎడారిలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండే వాతావరణ పరిస్థితులకు తోడుగా ఇస్లాం సాంఘిక ఆచార వ్యవహారాలు ప్రగాఢంగా ఉండే రాచరిక దేశం ఖతర్. ప్రపంచ కప్ పోటీలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఈ పన్నెండేళ్ల కాలంలో సవాలక్ష సవాళ్ళను ఎదుర్కొంది. ఖతర్ లో పాలన విధానాల తీరుతెన్నులు, ప్రత్యేకించి మానవ హక్కుల పరిస్థితి గురించి పాశ్చాత్య దేశాల సమాచార, ప్రసార సాధనాలు పుంఖానుపుంఖాలుగా కథనాలు వెలువరించాయి. గల్ఫ్ దేశాలు అన్నింటిలోనూ సామగ్రి రవాణాకై రోడ్డు రవాణా వ్యవస్థ అత్యంత కీలకం. పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ లు ఈ విషయంలో ఖతర్ పై ఆంక్షలు విధించి దిగ్బంధం చేశాయి. అయినా ఖతర్ చెక్కుచెదరకుండా ఈ సవాళ్ళని అధిగమించి ఫుట్బాల్ కప్ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫుట్ బాల్ క్రీడాభిమానుల హృదయాలను ఖతర్ విశేషంగా గెలుచుకుందనడంలో సందేహం లేదు. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ తో సహా అనేక మంది దేశాధినేతల సమక్షంలో రాజు శేఖ్ తమీం బిన్ హామద్ అల్ తానీ ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రవక్త మహమ్మద్ పై బిజెపి ప్రతినిధి వ్యాఖ్యల అనంతరం ఏర్పడ్డ దౌత్య సంక్షోభం, గూఢచర్యం ఆరోపణలపై కొంత మంది భారతీయుల నిర్బంధం, వివాదస్పద మతప్రచారకుడు జాకీర్ నాయక్ కూడ పోటీలకు రావడం మొదలైన ప్రతికూల అంశాల నేపథ్యంలో భారత ఉప రాష్ట్రపతి ఈ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొనడం అశ్చర్యకరం. ఫుట్ బాల్ చరిత్రలో తన పేరు చిరస్మరణీయంగా ఉండే విధంగా ఖతర్ ప్రతి వినూత్న చర్యకు నిధులు సమృద్ధిగా కేటాయించింది. ప్రపంచ క్రీడా చరిత్రలో ప్రప్రథమంగా యస్.ఏ.ఓ. అనే అత్యాధునిక కెమేరా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించింది. ఒక్కొక్క క్రీడాకారుడి 29 రకాల శారీరక కదలికలను 12 కెమేరాల ద్వారా నిక్షిప్తం చేయడంతో పాటు బంతిపై హై లెవల్ సెన్సార్ ను అమర్చడం ద్వారా ఫిఫాలో పారదర్శకతకు అగ్ర ప్రాధాన్యమిచ్చింది. స్టేడియంలలో ఎయిర్ కండిషన్డ్ సౌకర్యం కల్పించడంతో పాటు ప్రారంభోత్సవ పోటీకి వచ్చిన ప్రతి ఒక్కరికి ఖరీదైన అత్తరుతో పాటు ఇతర కానుకలనూ బహుకరించారు. ప్రపంచాన్ని ఆకర్షించే క్రమంలో ఖతర్ తన అస్తిత్వ మూలాలను మరిచిపోలేదు. చమురు సంపదను కనుగొనడానికి పూర్వం ఎడారులలో అరబ్బు తెగలు కొనసాగించిన జీవన విధానం స్టేడియంలలో ప్రతిబింబించే విధంగా ప్రాధాన్యమిచ్చింది. అల్ బేత్ స్టేడియంలో పోటీలను లాంఛనంగా ప్రారంభించగా, ఈ స్టేడియాన్ని సంప్రదాయ అరబ్బు సంస్కృతి ప్రతిబింబించే విధంగా నిర్మించారు. చమురు సిరులు వర్షించక ముందు అరబ్బు తెగలు ఎడారులలో గుడారాలు వేసుకుని జీవించేవారు. పెట్రో సంపదకు పూర్వం తమ ఎడారి గుడారాల జీవన విధాన సంప్రదాయాన్ని చాటి చెప్పే విధంగా అల్ బేత్ స్టేడియాన్ని నిర్మించారు. అన్ని గల్ఫ్ దేశాలలో సామాజిక, పాలనా వ్యవహారాలకు ఇస్లామిక్ ధర్మాలే మూలాధారాలు. అందుకే ఖతర్ కూడ క్రీడా పోటీలను వీలయినంతగా ఇస్లామీకరణ చేసింది. తద్వారా అరబ్బు ప్రపంచంలో తన ప్రాబల్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రయత్నించింది. పూర్తిగా అంగవైకల్యం ఉన్న ఘానం అల్ ముఫ్తా అనే యువకుడు పవిత్ర ఖురాన్ ను పఠించడం, విలక్షణ అమెరికన్ నటుడు మోర్గన్ ఫ్రీమాన్ దాని అర్థాన్ని తెలుసుకునే సంభాషణతో ఈ పోటీలు మొదలయ్యాయి. అదే పోటీలలో క్రైస్తవ ఆచారాల ప్రకారం బ్రిటన్ జట్టు క్రూసేడర్ వేషధారణను మాత్రం ఖతర్ అడ్డుకుంది. 28 రోజుల కొరకు తాము తమ ధార్మికాచారాలను మార్చుకోలేమంటూ ఖతర్ ప్రభుత్వం ప్రకటించడం అరబ్బు ప్రపంచంలో తన స్థానాన్ని పదిలపర్చుకోవడమని చెప్పవచ్చు. స్టేడియంల వద్ద మద్యపానీయాల విక్రయాన్ని ఖతర్ ప్రభుత్వం అనుమతించలేదు. అలాగని ఇస్లాం ధార్మికాచారాలకు భిన్నంగా ఉన్న ఇతర డిమాండ్లకు కూడ అంగీకరించలేదు. దీంతో సరళీకృత సంఘజీవనానికి తోడుగా వినోదభరిత వైవిధ్యం కొరకు ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాభిమానులలో అనేకులు దుబాయిలోని హోటళ్ళలో బస చేస్తూ ఖతర్ కు రాకపోకలు కొనసాగిస్తున్నారు. పోటీల నిర్వహణలో స్థానికంగా ఉంటున్న భారత ప్రవాసులు అందరూ ఔత్సాహికంగా పాల్గొంటున్నారు. విశాఖపట్టణానికి చెందిన భాగవతుల వెంకప్పతో సహా 20 మంది తెలుగు ప్రవాసులు వాలంటీర్లుగా ఉన్నారు. చిన్న దేశమైన ఖతర్ భద్రతా బలగాలకు మద్దతుగా పాకిస్తాన్ సైన్యం వచ్చి సహాయపడుతోంది. ఇంతకూ ఖతర్ జనాభా తెలంగాణలోని ములుగు జిల్లా జనాభాతో సమానంగా ఉంటుంది. భౌగోళిక వైశాల్యంలో ఈ గల్ఫ్ దేశం, ఆంధ్ర ప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాతో సమస్థాయిలో ఉంటుంది.

## డిసెంబర్ 31వరకు 30 పోలీస్ ఆక్ట్ 1861అమలు : జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జిల్లాలో 30 నవంబర్ నుంచి 31 డిసెంబర్ వరకు, 30 పోలీస్ ఆక్ట్ 1861అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎలాంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరపరాదన్నారు. నిషేదిత ఆయుదాలైన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎలాంటి ఆయుదాలు, ప్రజలకు ఇబ్బంది,చిరాకు, కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈసమయంలో నిషేదం అన్నారు. ఈ నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861కింద శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫ్రెజర్ ఉచితంగా అందజేసిన సుధీర్



జన్నారం, నవంబర్ 30, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొన్కల్ గ్రామంలోని ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల వాటర్ ఫ్రీజర్ ఉచితంగా కంప సుధీర్ అందజేయడం జరిగిందని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజల్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండు జనార్దన్, పోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, మాట్లాడుతూ మండల కేంద్రంలోని పొనకల్ ప్రభుత్వ పాఠశాలకు రూ,10, 000 విలువ గల వాటర్ ఫ్రీజర్ విరాళం ఇచ్చినందుకు కంప సుధీర్ ను వారు అభినందించారు. ఈ కార్యాక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభాకర్, విమల, సి ఆర్ పి దయాకర్, మధ్యాహ్న భోజన వంట సభ్యురాలు ఐలవేణి లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



జన్నారం, నవంబర్ 30, ప్రజాపాలన: స్వర్ణకారుల సంఘం కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలోని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఆధ్వర్యంలో జన్నారం మండల స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, కోశాధికారి ముమ్మటి రమేష్, సభ్యులు వై రామచంద్రం, నవీన్, వై సత్యం, ఐ కిరణ్, మన్మధ చారి, కట్ట వెంకటేశ్వర్లు, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య, ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, విజయ్ లు కార్యదర్శి అన్మయ్య, కోశాధికారి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 284 వి.వి. పాట్ లు గోవాకు తరలింపు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 (ప్రజాపాలన, ప్రతినిధి) : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 284 వి.వి. పాట్ లను గోవాకు తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఈ. వి. ఎమ్., వి.వి. పాట్ ల గోదామును జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో తెరిచి భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారులకు 284 వి. వి. పాట్ లను అందించడం జరిగిందని, అనంతరం అధికారులు, ప్రతినిధుల సమక్షంలో తిరిగి తీయడం జరిగిందని తెలిపారు. గోదాము రక్షణకు పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసి ఎల్లప్పుడూ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ ఆర్.డి.ఓ. రాజేశ్వర్, ఎమ్మార్వో రామ్మోహన్, ఎన్నికల డి.టి. జితేందర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



మధిర నవంబర్ 30 ప్రజ్ఞా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కలి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగిందిమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తాసిల్దార్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతులప్రధానడిమాండ్సఅయినఏకకాలంలో వెంటనే రుణమాఫీ చేయాలిగత ఎనిమిది సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలిధరణి పోర్టల్ రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలిఏదైతే ప్రాజెక్టుల నిర్మాణం వలన ప్రతి ఏట ముంపుకు గురి అవుతున్న ప్రాంతాల భూములకు శాస్వత పరిష్కారం చూపాలి. సమగ్ర భూసర్వే జరిపి నిజమైన హక్కు దారులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి. వివాదాస్పద భూములకు గ్రామా సభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారం చేయాలిఅన్ లైన్ మాత్రమే కాకుండా మాన్యువల్ రికార్డులను కూడా ఉంచాలి. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలి. 2014 నాటికే దరఖాస్తులు పెట్టుకొని పట్టాలు ఇవ్వని వారికి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకొని హక్కు పత్రాలు అందించాలి. దాన్యం కొనుగోలులో తరుగు పేరు మిద గత రెండు మూడు సంవత్సరాలుగా మిల్లరు చేసిన దోపిడీ మిద పూర్తి విచారణ జరపాలి. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వెంటనే రైతులకు ట్రాక్ సిట్ ఇవ్వాలి. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి ముదిగొండల మండలాధ్యక్షుడు లికొమ్మినేని రమేష్లి చింతకాని మండలాధ్యక్షుడు లిఅంబటి వెంకటేశ్వర్లులి బోనకల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిగాలి దుర్గారావులి ఎరుపాలెం మండల అధ్యక్షుడు లివేమిరెడ్డి సుధాకర్ రెడ్డిలి మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి ముదిగొండ మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు లివల్లూరి భద్రారెడ్డిలి చింతకాని మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు లికొప్పుల గోవిందరావులి ఎరుపాలెం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు లితలపురెడ్డి నాగిరెడ్డిలి బోనకల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు లినల్లమోతు సత్యనారాయణలి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల సేవాదళ్ అధ్యక్షుడు లిఆధూరి శీనులి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, పులిబండ్ల చిట్టిబాబులి మండల,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ జహంగీర్లి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం



మధిర రూరల్ నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధిమధిర మండలం దెందుకూరు గ్రామం బుధవారంం నాడు నందు స్థానిక సబ్ సెంటర్ గ్రామీణ పశు వైద్యశాల నందు ఈరోజు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినారుఈ వైద్య శిబిరంను సహాయ సంచాలకులు డాక్టర్ పండరి బాబు , పశు వైద్యాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎదకురాని పడ్డలు, చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధులు, తిరిగి పోర్లి ఎదకు వచ్చే పశువులు మరియు ఇతర వ్యాధులకు, లేగ దూడలకు నట్టల మందులు త్రాగించి వ్యాధులకు చికిత్స చేసినారు, ఈ సందర్భంగా రైతులకు వివిధ రకాల సీజన్ వ్యాధుల పట్ల అవగాహన చేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినారుఈ వైద్య శిబిరములో ఐఎన్ఏ సిఏటి ఫార్మా కంపెనీ వారు పాల్గొని రైతులకు వారి కంపెనీ మందులను చూడి పశు వులలో క్యాల్షియం ప్రయోజనాల గురించి అవగాహనపరిచి ఈ శిబిరం నందు మినరల్ మిక్చర్, క్యాల్షియం టానిక్, మరియు గర్భకోశ వ్యాధి మందులు ఉచితంగా పంపిణీ చేసినారుఈ శిబిరం నందు స్థానిక గ్రామీణ పశు వైద్య సబ్ సెంటర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ లక్ష్మణరావు, సుధాకర్, కరిమూన్, ఈ శిబిరిమనందు చికిత్స సేవలు అందించినారు మరియు పశుపోషకులు వట్టికొండ నాగేశ్వరరావు, తీర్థాల పుల్లయ్య, చావా వెంకటేశ్వరరావు, ఎడ్లపల్లి రమణ,వూట్ల మాధవరావు, తీర్థాల వంశీ, పిచ్చయ్య, పాల్గొన్నారు

## మంత్రి సమక్షంలో జరిగిన ప్రతిష్ఠ కార్మికుల ఒప్పందాన్ని యాజమాన్యం తక్షణమే అమలు చేయాలి



చౌటుప్పల్ నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): సిఐటియు చౌటుప్పల్ మండల మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్ ప్రతిష్ట కార్మికుల సమస్యలపై కార్మిక శాఖ మంత్రి చామకూరి మల్లారెడ్డి, కార్మిక శాఖ జాయింట్ కమిషన్ సమక్షంలో పరిశ్రమ పరిధిలో ఎండి తో జరిగిన వేతన ఒప్పందం అమలు చేయాలని, బైట ఉంచిన 43 మంది కార్మికులను తక్షణమే విధులకు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం రోజున చౌటుప్పల్ మండల 10వ మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రతిష్ఠ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు కనీస సమస్యలు పరిష్కారం చేయాలని, వేతన ఒప్పందం కోరుతూ 22 రోజులు సమ్మె చేయడంతో, కార్మిక శాఖ మంత్రి సమక్షంలో వేతన ఒప్పందం కు అంగీకరించి కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వచ్చి ప్రకటించిన ప్రతిష్ఠ యండి ఫణిరాజ్ గారు అగ్రిమెంట్ అమలు చేయకుండా ఉప ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుండి 43 మంది కార్మికులను విధులకు తిసుకోకుండా బైట ఉంచి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తక్షణమే కార్మికులను విధులకు తీసుకోవాలని మంత్రి సమక్షంలో జరిగిన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు ముందు సీనియర్ సిఐటియు నాయకులు, పట్టణ కన్వీనర్ యండి పాషా,మహాసభకు అధ్యక్ష వర్గంగా ఆదిమూలం నందీశ్వర్, గడ్డం వెంకటేశం, జొన్న కంటి దేవయ్యలు వ్యవహారించగా ఈ మహాసభలో ప్రతిష్ఠ యూనియన్ నాయకులు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ఉ పాధ్యక్షుడు మాంద్ర శ్రీను, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యురాలు అరుణ, నాయకురాలు సుజాత, సంధ్యారాణి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి కలకుంట్ల శివ, నాయకులు, దౌడి యాదగిరి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చీమకండ్ల శ్రీరాములు, కల్పన,మస్కు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బయటి వ్యక్తులను నమ్మొద్దు.. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కందాల



పాలేరు నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి: నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా బుధవారం. గువ్వల గూడెం గ్రామం నుండి. డీజే సౌండ్ ఆటపాటలు కోలాట నృత్యాల తో ఆత్మీయ సమ్మేళన వేదిక వద్ద కు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా హాజరైన పాలేరు శాసనసభ్యులు. కందాల ఉపేందర్ రెడ్డి, తో పాటు నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయనకి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరి స్వార్థం కోసం మీలో మీరు కొట్లాడు కోవద్దు అని, గువ్వలగూడెం గ్రామంలో మీలో మీకే కొట్లాట్లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని,గొడవలు పెట్టే రాజకీయం చేయాలనుకుంటున్నారని. ఎన్నికల్లో మీకు ఎవరైతే మంచి చేస్తారనుకుంటారో వారికే ఓటెయ్యండని,మీ గ్రామాన్ని అభివృద్ధి పరిచే భాద్యత నాది అని అన్నారు. అలాగే గువ్వలగూడెం గ్రామానికి 50 – 60 ఇళ్లు ఇప్పిస్తా...ఇంకో ఐదు ఇళ్లు నా సొంతంగా ఇస్తానని అన్నారు. బయటి వ్యక్తులను నమ్మొద్దు, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, డి సి సి బి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, కుసుమంచి ఎంపీపీ బి శ్రీనివాస్, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాఖమూరి సతీష్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్,మన్నేపల్లి రమేష్, బోల్లి కొండ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

## స్వయం పరిపాలన దినోత్సవం



చేవెళ్ల నియోజకవర్గం:చేవెళ్ల :(ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల కౌకుంట్ల గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది 10వ తరగతి 9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు డీఈవోగా ఐశ్వర్య, ప్రధానోపాధ్యాయులుగా మాధవ్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు, ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామంతాపూర్లో దేవాలయ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం



మేడిపల్లి, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న దేవాదాయ శాఖ భూములను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో బుధవారం దేవాదాయ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, తాసిల్దార్ సునీత, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, మల్లికార్జున స్వామి దేవాలయం కార్యనిర్వాహన అధికారి నరేందర్ శ్రీనివాస్ రావు తదితరులతో కలిసి పలు ప్రాంతాల్లో ఉన్న దేవదాయ శాఖ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మాట్లాడుతూ రామంతాపూర్లోని దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దేవాదాయ శాఖ భూములను సర్వే చేయించి పూర్తిస్థాయిలో హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఓల్డ్ రామంతాపూర్ మల్లికార్జున స్వామి దేవాలయం పక్కనే ఉన్న గ్రామ కంఠం స్థలాన్ని పార్కింగ్ కోసం ఉపయోగిస్తామని ఆమె తెలిపారు. ఇందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులకు రాతపూర్వకంగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. స్థల యజమానులతో ఒకసారి సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రామంతాపూర్ శ్రీరామ కాలనీలోని సర్వేనెంబర్ 91/1, 91/2 లోని 33 గుంటల స్థలంలో కళ్యాణ మండపం నిర్మిస్తామని, ఇందులో ఆరు గుంటల స్థలంలో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించామని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా భగయాత్ లోని సర్వే నెంబరు 1 లోని ఒక ఎకరా 12 గుంటల స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని, గడ్డి భూములను వేలం వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ భూములకు సంబంధించిన పలు విషయాలను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, సంకూరి కుమారస్వామి, కామేశ్వరరావు, వంగాల సంతోష్ గుప్తా, పరి శ్రీనివాస్, శైలేందర్ , మామిండ్ల సుధాకర్ యాదవ్ ,పలువురు కాలనీవాసులు స్థానిక నేతలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతం చేయాలి



జన్నారం, నవంబర్ 30, ప్రజాపాలన: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ నిర్మల్ జిల్లాలో చేపట్టి 5వ విడత ప్రజా సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయాలని బుధవారం బిజెపి ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు అజ్మీర హరి నాయక్, జన్నారం మండల అధ్యక్షులు గోలిచంద్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో గోడపత్రాలను ఆవిష్కరించి ప్రచార రథం ప్రారంభించారు. ఖానాపూర్ నియోజవర్గంలో డిసెంబర్ 7 తేదీన పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఆ పాదయాత్రను విజయవంతం చేసేలా ప్రచార రథంతో గ్రామ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ పాదయాత్రకు నాయకులు, కార్యకర్తలు, యూత్ ప్రజలందరూ భారీ సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా అధ్యక్షులు బోడ తిరుపతి, బీజేవైఎం అధ్యక్షులు మడుగు ప్రవీణ్, బాదంపల్లి బూత్ అధ్యక్షులు చందు, సాయి నిఖిల్, రేండ్లగూడ జనరల్ సెక్రెటరీ నరేష్, మాజీ ఎంపీపీ జక్కుల సురేష్, మాజీ మండల అధ్యక్షులు వీరాచారి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ దేవరకొండ శివ, బీజేవైఎం నాయకులు శర్మ, రాజు గౌడ్, బీజేపి నాయకులు గంగమల్లు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు**



బోనకల్,నవంబరు 30, ప్రజా పాలన ప్రతినిధి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బుధవారం మధిర పట్టణంలో భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున మండల నాయకులు, రైతులు హాజరయ్యారు.ముందుగా మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తాసిల్దార్ కి ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని, కోరారు.ఏకకాలంలో వెంటనే రుణమాఫీ,గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలకు వెంటనే నష్టపరిహారం,ధరణి పోర్టల్ ను వెంటనే రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని, సమగ్ర భూసర్వే జరిపి నిజమైన హక్కు దారులకు పట్టా పాసు పుస్తకాలు పంపిణీ చేయాలనీ డిమాండ్ చేశారు. వివాదాస్పద భూములకు గ్రామా సభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారం చేపట్టాలని,ఆన్ లైన్ మాత్రమే కాకుండా మాన్యువల్ రికార్డులను కూడా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు,2014 నాటికే దరఖాస్తులు పెట్టుకొని పట్టాలు ఇవ్వని వారికి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకొని హక్కు పత్రాలు అందించాలని అన్నారు.ప్రస్తుతం ధాన్యం చేతికొస్తున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వెంటనే రైతులకు ట్రాక్ సిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.దాన్యం కొనుగోలులో తరుగు పేరుతో గత రెండు, మూడు సంవత్సరాలుగా మిల్లర్లు చేసిన దోపిడీ మిద పూర్తి విచారణ జరపాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు పోరుబాట ధర్నాలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతులతో ప్రగతి భవన్ సైతం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,గోవిందాపురం(ఏ) గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా శ్రీనివాసరావు,యువజన కాంగ్రెస్ నాయకులు ఎసుపోగు హేమూన్,బీసీ సెల్ మండల కమిటీ సభ్యులు పంది రామారావు,బుడుగు జంగాల మండల అధ్యక్షుడు శ్రిపాటి నాగరాజు,పెద్దబీరవల్లి గ్రామ ఎస్సి సెల్ నాయకులు గండమాల రామరావు,గొరెముచ్చు ఆనందరావు,ఆయా గ్రామాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమ తొలి అమరుడు పోలీస్ క్రిష్టన్న



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న ముదిరాజ్ గారిని యాదిలో తలుసుకుంటు13వ,సంస్మరణ దినంను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నేడు సమయం ఉ,10 గంటలకు అమరవీరుల స్తూపం గన్ పార్క్‌హైదరాబాద్ నందు,నిర్వహిస్తూన్న సందర్భంగా ఈరోజు ఇబ్రహీంపట్నం శాసనసభ సభ్యులు , మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా గోడ పత్రిక మరియు కరపత్రం విడుదల చేయడం జరిగింది,అదేవిధంగా ఇబ్రహీంపట్నం, యాచారం,మంచల్,అబ్దుల్లాపూర్, పోలిస్ స్టేషన్ లలో కూడ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటి సభ్యులు బొద్రమోని యాదగిరి ముదిరాజ్ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కమిటీ సభ్యుడు జిలమోని రవీందర్ గారు,మంచల్ మండల మత్స్యశాఖ అధ్యక్షుడు తలారి సతీష్ చంద్ర, యాచారం మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ,వైస్ ప్రెసిడెంట్ అశోక్ , సంగం రాజు,యాచార మండల ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు. %ణజుజ% 1 పోలీస్ కిష్టన్న వర్ధంతిని ప్రభుత్వంఅధికారికంగ నిర్వహించాలి.కామారెడ్డి మెడికల్ కాలేజ్ కి కిష్టన్న పెరు పెట్టాలి.పోలీస్ డిపార్ట్ మెంట్ లో కిష్టన్న పెరుమీదుగాఅవార్డులు ఇవ్వాలి.ట్యాంక్ బండ్ పై కిష్టన్న విగ్రహం పెట్టాలి.ప్రతి గ్రామంలో ప్రతి ముదిరాజ్ సంగం అద్వర్యం లోకిష్టన్నవర్ధంతి నిర్వహించాలిమన అమర వీరుల చరిత్ర మనమే రాసుకుంటు అందరికి తెలిసేలా చేయాలి.పోలీస్ కిష్టన్న తో పాటు 84 మంది అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ మనం వారి త్యాగాలు గుర్తు చేసుకుందంనవ్వేటోడు నవ్విన తిట్టే టోడు తిట్టిన ఎన్ని రకలుగా హింహించిన మా ఏకైక లక్ష్యం బి సి ఎ అనే ముక్తకంఠంతో పోరాడుతున్నది తెలంగాణ ముదిరాజ్ మహాసభమాత్రమే.కాలంతో కలిసి వచ్చే అవకాశాలు ముదిరాజ్ కులం ఉపయోగించు కొకపోవడం వెనుకబాటుతనానికి కారణం అవుతుంది.ముదిరాజ్ రాజకీయ నాయకుల్లో మార్పు రాకపోతే మన మొదటి రణం మన నాయకులపై నే ఉంటుంది.పోలీస్ కిష్టన్నకు జోహార్లు అర్పిస్తూ %ణజుజ%1 న గ్రామాల్లో ప్రతి ముదిరాజ్ సంగం జెండాలు ఎగురవేసి ఘనంగా నివాళులు అర్పించాలి ముదిరాజులు , పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, ఆయన తెలిపారు,

## ధరణి పోర్టల్ రద్దు చేయాలి

**పొడుభూములకు పట్టా పాసుబుక్కులు ఇవ్వాలి**

**ఎటీపీసీసీ సభ్యులు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి**



చౌటుప్పల్ నవంబర్ 30 (ప్రజా పాలన ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా అమాయక రైతులను మోసం చేస్తుందని టిపిసిసి సభ్యులు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు డిసిసి కార్యదర్శి సూరి నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న చెల్లమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతుల పాలిట శాపంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే భూములు పంచడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల దగ్గర నుండి భూములు లాక్కొని తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తుందని మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు కమిషన్లకు అలవాటు పడ్డ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములను పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందు లకు గురి చేస్తుందని అన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టా పాస్బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో రైతుల పక్షాన పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, జిల్లా నాయకులు బుజ్జ సంధ్యారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం, ముప్పిడి సైదులు, మల్కాపురం నరసింహ, బోయ దేవేందర్, లందగిరి భీమయ్య, ఊదరి శ్యామ్, చెరుకు లింగస్వామి, శామకూర రాజయ్య, కళ్లెం దయాకర్, ఊదరి నరసింహ, సుక్క కృష్ణ, సత్యం, ఊదరి మహేష్, ఊదరి శ్రీనివాస్, ఊదరి మహేష్, ఊదరి రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయాస్తమాన పూజలు



మధిర రూరల్ నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో బుధవారం జరిగిన ఉదయాస్తమాన పూజల్లో టౌన్ ఎస్ఐ ఎస్ సతీష్ దంపతులు పాల్గొన్నారు. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారులకు వారు చెడే లక్ష్మీనారాయణ కుమారుడు అర్జున్ దంపతులు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ ఎస్ సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఈ అన్నదాన కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు బుధవారం నాడు సాయంత్రం పూట అయ్యప్ప స్వామి దేవాలయంలో పడి పూజా కార్యక్రమం పాల్గొని శివేలు కార్యక్రమంలో పాల్గొని ఎస్సై సతీష్ కుమార్ స్వాములకు మాలదారులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బత్తుల శ్రీనివాసరావు స్వామి చెరుపల్లి శ్రీధర్ స్వామి మైనీడి జగన్మోహన్ రావు స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు దేవి శెట్టి రంగా, గాంధీ స్వాములు అర్చకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చౌటుప్పల్ నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): యాదద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామ పంచాయితీకి సంబందించిన రెవిన్యు సర్వే నెంబర్ల గెజిట్ నమోదు2018 ప్రకారం సర్వే నెం 266, 268, 269, 270, 290లో విస్తీర్ణం73.24 గల భూమి లింగోజిగూడెం రెవిన్యు గ్రామంలో నమోదు చేసినారు. ఇట్టి సర్వే నెంబర్లను రద్దుచేసి, మరలా యధావిధిగా అంకిరెడ్డిగూడెం రేవిన్యూలో గెజిట్ 2022 ప్రకారం నమోదు చేయించినందుకు మున్సిపల్ శాఖ మంత్రికల్వకుంట్ల తారక రామారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఏర్పంచ్ సూర్వీ మల్లేష్ గౌడ్,గ్రామశాఖ టీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుర్వి విజయ్,నాయకుల భీమగోని మల్లేష్, వార్డు సభ్యులు భీమగోని అండాలు, బొమ్మని స్వామిగౌడ్, అంతటి వెంకటేశం, మోడపు జంగయ్య, ప్రసాద్,నాగేష్, మహేష్, రమేష్, పల్చమ్ వెంకటేశం, అంజయ్య, బుషిగంపల సురేష్, మల్లేష్,పందుల మణికుమార్,సూర్వీ రవికిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.


## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం

**రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు నూలి శుభప్రద పటేల్**




వికారాబాద్ బ్యూరో 30 నవంబర్ ప్రజాపాలన : రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం అని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ది లైట్ ఫౌండేషన్, ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును డాక్టర్ టి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టి.ఆనంద్ డాక్టర్ రక్తదాన శిబిరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేకప్రాణాలు పోతున్నాయని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలకు వచ్చి బ్లడ్ డొనేషన్ చేయాలనీ సూచించారు.

## బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండోసారి కోట్నాక విజయ్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండోసారి కొట్నాక విజయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగ కొనసాగిస్తున్నట్లు బిజేపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని బిజేపి కార్యాలయంలో ఎర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లడుతూ పార్టీ బలోపేతం కోసం పని చేసిన నాయకులకు గుర్తింపును ఇస్తూ పదవులు అప్పగించడం జరిగిందని అన్నారు. నిజాయితీగా పని చేసి పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తేవాలని అన్నారు. అనంతరము బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోట్నక విజయ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి నాయకులు సేర్ల మురళి, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే యావర్ రోడ్డు విస్తరణ జపం

## బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి




జగిత్యాల, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల లోని యావర్ రోడ్డు విస్తరణ పనులపై ఎవరికి చిత్తశుద్ధి లేదని కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం చేసే జపంగా మార్చేశారని బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముదుగంటి రవీందర్ రెడ్డి మాట్లాడారు. జగిత్యాల మునిసిపాలిటీ 1952 లో ఏర్పాటై శరవేగంగా అభివృద్ధి చెందుతూ గ్రేడ్ 3 మునిసిపల్ నుంచి గ్రేడ్ 1 గా ఎదిగిందన్నారు. అయినా ఏండ్ల నుంచి యావర్ రోడ్డు విస్తరణ కేవలం మాటలకే పరిమితమైందన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అధికారంలోకి వస్తే విస్తరణ చేస్తామని ప్రకటిస్తూ దశాబ్దాలుగా ప్రజలను వంచిస్తూ వస్తున్నారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిల్లా ల విస్తరణలో జగిత్యాల జిల్లా గా మారిందన్నారు. అదే తరహాలో రోజురోజుకు జగిత్యాల జిల్లా కు వచ్చే వారితో పట్టణ రోడ్లపై ఒత్తిడి పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయన్నారు. అలాగే ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రధానంగా యావర్ రోడ్డు పై ఒత్తిడి పెరుగుతోందన్నారు. 1989 లోని మాస్టర్ ప్లాన్ లోనే యావర్ రోడ్డు విస్తరణపై క్లారిటీ ఉందని, ఆనాటి నుంచి నేటివరకు పాలకులు యావర్ రోడ్డు విస్తరణ పనులను చేపట్టడమే మానేశారన్నారు. యావర్ రోడ్డును వంద ఫీట్ల విస్తరణ తో కేవలం 212 మందికి నష్టం వాటిల్లుతుందని ముదుగంటి రవీందర్ రెడ్డి చెప్పారు. ఇందులో చాలామందికి పాక్షికంగా నష్టం జరుగుతుండగా కేవలం 20 నుంచి 25 మందికి పూర్తిగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. యావర్ రోడ్డులో ముఖ్యమైన సెంటర్లు ఉన్నాయని చెప్పారు. పాలకులు ప్రభుత్వ కార్యాలయాల్లోని గోడలను మాత్రమే వెనక్కు జరిపి యావర్ రోడ్డు విస్తరణను మానేశారన్నారు. గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే యావర్ రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రకటించాడని అలాగే 2017 నవంబర్ నెలలో జగిత్యాలకు వచ్చిన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ కూడా హామీ ఇచ్చారని ఇప్పటికీ విస్తరణ పనుల జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ సుందరికరణ పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదుగంటి రవీందర్ రెడ్డి కోరారు. ప్రతి చిన్న విషయానికి స్పందించే నేపథ్యం ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇటీవలే బండి సంజయ్ అంశంలో స్పందించారని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరుతున్నానని యావర్ రోడ్డు విస్తరణ పనులను ఎన్నికల వాగ్దానంగా మార్చకుండా విస్తరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించాలని మళ్ళీ ఎన్నికలు దగ్గరకొస్తున్నాయని యావర్ రోడ్డు ను ఎన్నికల వాగ్దానంగా మిగల్చరాదని ముదుగంటి రవీందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఏ.సి.ఎస్ రాజు. చీటి చంద్రశేఖర్ రావు,గుర్రం రాము, మాడిశెట్టి మల్లేశం, లక్ష్మారెడ్డి, ఇత్తడి రాజారెడ్డి, మొర్రి విజయ్, గోగికారి మహేందర్, పోరండ్ల బిక్షపతి, బిట్టు. మారుతి. నిఘాబాబు, కూర్మచలం సతీష్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, కాసారపు శ్రీనివాస్, గోపురం సాయి, నాగరాజు, కోల రాజ్ కుమార్, తరాల మహేష్ చుక్క అశోక్, ఎక్కల్ దేవ్ చిన్న మల్లేష్. బొమ్మిశెట్టి ప్రవీణ్, శంకర్, పిట్టల రాకేష్, గాజోజీ సంతోష్, అనిల్ బస నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభల వాల్‌పోస్టర్ విడుదల



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇబరహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత 17 వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సంధ్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ ఈ మహాసభలు డిసెంబర్ 13– 16 వరకు హైదరాబాద్ ఉస్మనియా యూనివర్సిటీ లో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ మహాసభలకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి , ఎస్ఎఫ్ఐ మాజీ భారత నాయకులు మాణిక్ సర్కార్ హాజరవుతున్నారు.ఈ మహాసభల తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి హైదరాబాద్ నగరంలో జరగబోతోంది ఈ యొక్క మహాసభల సందర్భంగా 13వ తారీఖున హైదరాబాద్ నడిబొడ్డున భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు ఈ యొక్క బహిరంగ సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు తరంగ్ , మద్దెల శ్రీకాంత్ , నాయకులు లక్ష్మణ్ సందీప్ వర్షిత్ భానులి శివ తదరులు పాల్గొన్నారు .

## మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 30 నవంబర్ ప్రజాపాలన : మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి డిసెంబర్ 15 నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు మనబడి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా మంజూరైన 37 పాఠశాలల్లో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ క్రింద చేపట్టిన ప్రహరి గోడలు, కిచెన్ షెడ్ లు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులన్నీ పూర్తిచేసి పాఠశాలలకు కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలన్నారు. మిగిలి ఉన్న పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, పరిపాలనాపరమైన అనుమతులు, గ్రౌండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇఇ లు, డీఈలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని అన్నారు.డిసెంబర్ 15 నాటికి అన్ని హంగులతో పాఠశాలలను సుందరీకరించి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డి ఆర్ డి ఓ కృష్ణన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి. ఇరిగేషన్, టీఎస్ ఇ డబ్ల్యూ ఐ డి సి శాఖల ఇఇ లు, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఎంఎం, అల్ ఇండియా మూడవ మహాసభలు



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 ప్రజాపాలన, ప్రతినిధి) : బీహార్ రాష్ట్రం బేగుసారయి పట్టణంలో డిసెంబర్ 3,4,5, తేదీలలో జరిగే కెవిపిఎస్ అనుబంధ జాతీయ సంఘం అయిన దళిత శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) ఆల్ ఇండియా మూడో మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుండి హాజరయ్యే 23 మంది ప్రతినిధులను ఈనెల 10వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కెవిపిఎస్ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న దుర్గం దినకర్ ను ఈ సమావేశాలకు ప్రతినిధిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం..



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 30 ప్రజా పాలన ప్రతినిధి,:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ..సాగర్ రహదారిపై నిరసన తెలియజేయడం జరిగింది..లికాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమానికి కార్యక్రమంకి ఇంచార్జ్ లిమరికంటి భవాని రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్నాథ్ రెడ్డి.. ఈసీ శేఖర్ గౌడ్‌లి.. తోపాటు మండల,మున్సిపల్ అధ్యక్షులు..నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు..ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరు కావడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల పాలిట ధరణి పోర్టల్ పెద్ద శాపంగా మారిందని.. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నా అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు..ప్రభుత్వం తక్షణమే ధరణి వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు..రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందించాలని, ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని..పట్టాలు పట్టాలు అందించాలని తెలియజేశారు..రైతు రుణమాఫీ చేస్తామని నమ్మించి మోసం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం చెబుతామని అన్నారు.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మైనింగ్ జోన్లను ఎత్తివేయాలని.. మైనింగ్ భూ భాదిత రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా తెరాస భాజాప ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు..డిసెంబర్ 5వ తేదీన వేలాది మంది రైతుల చే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి సభ్యులు బింగి దేవదాస్ గౌడ్.. యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి..వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి..వివిధ మండల,మున్సిపల్ అధ్యక్షులు..జడల రవీందర్ రెడ్డి..కొత్త ప్రభాకర్ గౌడ్..మస్కు నరసింహ..వింజమూరి రాంరెడ్డి.. కొత్తపల్లి జైపాల్ రెడ్డి..కొత్తకురుమ మంగమ్మ శివకుమార్ తో పాటు స్థానిక కౌన్సిలర్స్ ఆకుల మమత ఆనంద్..మోహన్ నాయక్..తోపాటు వివిధ మున్సిపాలిటీ ల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు.. సర్పంచులు..తోపాటు స్థానిక నాయకులు కొత్త ప్రవీణ్ గౌడ్.. కొంద్రు ప్రవీణ్..ప్రేమాకర్ రెడ్డి.. పాండురంగారెడ్డి.సొప్పరి రవికుమార్...మంకాల కరుణాకర్.. శ్రీకాంత్..రామకృష్ణ యాదవ్..నందకిషోర్..రాజశేఖర్ రెడ్డి. శ్రీధర్ గౌడ్.. సాయి..ముత్యాల శ్రీహరి...సోహెల్..గోపాల్ తోపాటు వందలాదిమంది కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు,

## అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్రెడ్డి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం చింతపట్ల గ్రామ శ్రీనివాస్ స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి , అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అయ్యప్ప స్వామి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని లిమర్రి నిరంజన్ రెడ్డి వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరితా పాండురంగారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, చరణ్ ముదిరాజ్, రామకృష్ణ మరియు వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్



బోనకల్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని నెలలుగా గ్రామ ప్రజలు విద్యుత్ సమస్యల తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వార్డు ప్రజలు గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ కు పిర్యాదు చేయగా విద్యుత్ అంతరాయం తో ప్రజలు ఇబ్బంది పడకూడదని విద్యుత్ అధికారులని సంప్రదించగా వారి చొరవతో బుధవారం విద్యుత్ సమస్య తలెత్తకుండా గ్రామంలో విద్యుత్ అధికారులచే సమస్యను పరిష్కరించడానికి తను స్వయంగా విద్యుత్ అధికారుల వెంట ఉండి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పలు కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజలకు తోడుగా ఉంటూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, బోనకల్ గ్రామం ఆదర్శ గ్రామంగా కావాలని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ విద్యుత్ సమస్యను పరిష్కారం చేసిన కృషికి గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, జూనియర్ లైన్మెన్ రాజేష్, పంచాయతీ సిబ్బంది షేక్ దస్తగిరి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర పాఠశాలలో ఇగ్గనైట్ ఫెస్ట్ కార్యక్రమం



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తెలంగాణ ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో ఇగ్నైట్ పేస్ట్ రీజనల్ కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ పి ఎస్.కళ్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నళిని మోహన్ మాట్లాడుతూ రెండు రోజుల ఈ కార్యక్రమంలో మొదటిరోజుగా సైన్స్ ఫెయిర్, వ్యాసరచన పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల యందు యూత్ పార్లమెంట్, పాటల పోటీలు తదితర అంశాలపై విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, బ్రహ్మాచారి, మహేంద్ర, లక్ష్మీ ప్రసన్న, కవిత, స్వరూప, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ శాంత కుమార్‌కి సేవా పురస్కారం



మధిర రూరల్ నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు స్థానిక మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయంలోని ఇన్ వార్డులో పనిచేస్తున్న కానిస్టేబుల్ శాంత కుమార్ కి సేవా పురస్కారంతో పాటు క్యాస్ రివార్డు లభించింది. సర్కిల్ కార్యాలయం ఇన్ వార్డులో పనిచేస్తున్న కానిస్టేబుల్ శాంత కుమార్ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఉన్నతాధికారులకు కావలసిన సమాచారాన్ని తక్షణమే అందిస్తున్న కానిస్టేబుల్ శాంతి కుమార్ వైరా ఏసిపి రెహమాన్ చేతుల మీదుగా సేవా పురస్కారంతో పాటు క్యాష్ రివార్డు అందుకున్నారు. సేవా పురస్కారాన్ని అందుకున్న కానిస్టేబుల్ శాంతి కుమార్ ని మధిర సీఐ మురళి అభినందించారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మెడిసిన్ సీటు సాధించిన పెద్దింటి కుసుమ అభినందనలు



మధిర రూరల్ నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో మాటూరుపేట గ్రామంలో బుధవారం నాడు గ్రామ సర్పంచి ఆధ్వర్యంలోమెడిసిన్లో మెరిసిన పెదింటి కుసుమం.చదువుల సరస్వతికి అభినందనలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు.మండల పరిధిలోని మాటూరుపేట గ్రామనికి చెందిన అన్నెం గోపాలరావు–నిర్మల కుమార్తె అన్నెం భార్గవి సిద్దిపేట జిల్లాలోని సురభి మెడికల్ కాలేజీలో సీట్ సాధించటంతో టిఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో టిఆర్ఎస్ నాయకులు రావూరి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు, ముదిగొండ వెంకట నరసయ్య,తల్లపురెడ్డి వెంకటరామిరెడ్డి,చెరుకుమల్లి పాపారావు, మాజీ సర్పంచ్ తోట కృష్ణయ్య ఉన్నారు.


## మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మధిర నవంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక మార్కెట్ యార్డులో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల వరకు తీసుకు రావడం జరిగింది.ఇంతటి గొప్ప పరిపాలన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మనమందరం రుణపడి ఉండాలి.మధిర మార్కెట్ యార్డ్ నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో,అధికారులతో కలిసి ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరావు సొసైటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ చావా వేణు సుధాకర్ బి వి ఆర్ జీవి రెడ్డి వెంకటేశ్వరరావు మాధురి అప్పారావు మున్సిపల్ చైర్మన్ మొండితోకలత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు భాస్కర్ రెడ్డి వీరారెడ్డి టిఆర్ఎస్ నాయకులు శ్రీను పాల్గొన్నారు



## నన్ను నమ్మండి బ్రో..అడివి శేష్ కౌంటర్!




'కార్తికేయ 2' తనేవాత తెలుగు సినిమాలు ఆ స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం లేదు. మెగాస్టార్ నటించిన 'గాడ్ ఫాదర్' దీపావళి సందర్భంగా థియేటర్లలో సందడి చేసినా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావాన్ని చూపించలేకపోయింది. ఆ తరవాత సమంత నటించిన 'యశోద' అయినా బాక్సాఫీస్ వద్ద కొత్త కళని తీసుకొస్తుందని ఆశించారు. ఆ స్థాయిలో కాకపోయినా ఫరవాలేదనిపించింది. అయితే డబ్బింగ్ సినిమాల తరహాలో మన సినిమాలు 'కార్తికేయ 2' తరువాత సందడి చేయడం లేదు. ఈ నేపథ్యంలో అందరి దృష్ణ ఇప్పుడు డిసెంబర్ 2న విడుదలవుతున్న 'హిట్ 2'పై పడింది. క్షణం నుంచి 'మేజర్' వరకు వరుసగా ఐదు హిట్ లని తన ఖాతాలో వేసుకున్న అడివి శేష్ ఈ మూవీలో హీరోగా నటించాడు. 'హిట్' మూవీకి ఫ్రాంచైజీగా నేచురల్ స్టార్ నాని నిర్మించిన ఈ మూవీకి శైలేష్ కొలను దర్శకత్వం వహించాడు. 'ఖిలాడీ' ఫేమ్ మీనాక్షీ చౌదరి హీరోయిన్ గా నటించిన ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కోసం తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ ట్రైలర్ లతో ఇప్పటికే భారీ బజ్ క్రియేట్ అయిన ఈ మూవీతో మళ్లీ టాలీవుడ్ లో సరికొత్త హంగామా మొదలు కానుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీ మరో రెండు రోజుల్లో థియేటర్లలోకి రాబోతోంది. ఇదిలా వుంటే మర్డర్ మస్టరీ నేపథ్యంలో ఒళ్లు గగుర్పొడిచే విజువల్స్ తో ఓ సైకో కిల్లర్ కథగా రూపొందిన ఈ మూవీపై ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. ఈ మూవీలో హీరోయిన్ గా నటించిన మీనాక్షిచౌదరినే సైకో కిల్లర్ అంటూ ఓ వార్తని నెటిజన్ నెట్టింట వైరల్ చేస్తున్నాడు. ఇది హీరో అడివి శేష్ కంటపడింది. వెంటనే దీనికి తనదైన స్టైల్లో అడివి శేష్ కౌంటర్ ఇచ్చాడు. ఇంతకీ నెటిజన్ ఏమని ప్రచారం చేస్తున్నాడంటే..గైస్ సినిమాలో హీరోయిన్ మీనాక్షీ చౌదరినే విలన్ అంటా. మా ఫ్రెండ్ ఒకరు సినిమాలో నటించిన పోలీస్ కానిస్టేబుల్స్ లో ఒకరుగా నటించాడు. నేను చెప్పిందే సత్యం.. నిజం హీరోయినే ఇందులో బ్లడీ సైకో' అంటూ కొంత మందిని నమ్మించే ప్రయత్నం చేయడం మొదలు పెట్టాడు.

## 'ఆదిపురుష్' కు దక్కనిది 'హను-మాన్' కు దక్కింది..!



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "హను-మాన్". తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఇది హనుమంతుడి పాత్ర ఆధారంగా రూపొందించబడిన ఫిక్షనల్ సూపర్ హీరో మూవీ. ఇప్పటికే వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్ సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఇందులోని నాణ్యమైన వీఎఫ్ఎక్స్ మరియు గ్రాఫిక్స్ అందరినీ అబ్బురపరిచాయి. సినీ అభిమానులే కాకుండా పలువురు ప్రముఖులు సైతం "హను-మాన్" సినిమా టీజర్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. అలానే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా టీమ్ ని ప్రశంసించారు. బీజేపీ నేత కిషన్ రెడ్డి రీసెంట్ గా 'హను మాన్' టీజర్ చూసి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా కలిసి అభినందించారు. టీజర్ చాలా బావుందని.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ఇటీవల కాలంలో కొన్ని రాజకీయ పార్టీలు నిర్దిష్టమైన కంటెంట్ తో తెరకెక్కే చిత్రాలకు సపోర్ట్ గా నిలుస్తున్నారు. 'కార్తికేయ 2' చిత్రానికి అధికార బీజేపీ పార్టీకి చెందిన నాయకులు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇది పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటడానికి ఎంతో కొంత సహాయపడిందనేది వాస్తవం.

# టిల్లు రూమర్స్ పై క్లారిటీ ఇస్తాడట!





ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన 'డీజే టిల్లు' సైలెంట్గా విడుదలై సెన్సేషనల్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. సిద్దూ జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. అత్యంత తక్కువ బడ్జెట్ తో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రూ. 50 కోట్లని రాబట్టడంతో ఒక్కసారిగా సిద్దూ జొన్నలగడ్డ కు భారీ క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాకు దర్శకుడు విమల్ కృష్ణే అయినా క్రెడిట్ మొత్తం సిద్దూ జొన్నలగడ్డకే దక్కింది. దీంతో సీక్వెల్ పై అంచనాలు పెరిగాయి. 'డీజే టిల్లు' హ్యూజ్ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో దీనికి ప్రస్తుతం సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్'ని రూపొందిస్తున్నారు. ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లే సందర్భం నుంచే వరుస వివాదాలు చుట్టుముట్టడం మొదలైంది. ముందు ఈ ప్రాజెక్ట్ నుంచి దర్శకుడు విమల్ కృష్ణ తప్పుకున్నాడు. అదేంటంటే చేసిన సినిమానే మళ్లీ చేయడం తనకు ఇష్టం లేదని చెప్పుకొచ్చాడు. తన ప్లేస్ లో మల్లిక్ రామ్ వచ్చి చేరాడు. కట్ చేస్తే హీరోయిన్ నేహా శెట్టి ఔట్.. ఆ ప్లేస్ లో అనుపమ పరమేశ్వరన్ వచ్చేసింది. రెగ్యులర్ షూటింగ్ మొదలైంది అంటూ టీమ్ ఓ వీడియోని విడుదల చేసింది. ఆ వీడియోలో పూజా హెగ్డే తో పాటు అనుపమ పరమేశ్వరన్ పై కూడా సిద్దూ జొన్నలగడ్డ పంచ్ వేశాడు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు కానీ ఈ మూవీ నుంచి అనుపమ పరమేశ్వరన్ కూడా తప్పుకుందని తెలిసింది. తను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడానికి కారణం సెట్ లో హీరో సిద్దూ జొన్నలగడ్డ వ్యవహరించిన తీరు అని అది నచ్చకే అనుపమ ఈ మూవీ నుంచి తప్పుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. తన స్థానంలో నయా రాధికగా మడోన్నా సెబాస్టియన్ ని ఎంపిక చేసుకుంటున్నారట. అయితే ఈ వార్తలపై సిద్దూ జొన్నలగడ్డ సోషల్ మీడియా వేదికగా స్పందిచాడు. టైటిల్ సాంగ్ షూట్ చేస్తున్న ఓ స్టిల్ ని అభిమానులతో పంచుకున్న సిద్దూ ఫ్రెష్ అంట్ న్యూ రైడ్ ని మీకు అందిస్తానని ప్రామిస్ చేస్తున్నానన్నాడు. అంతే కాకుండా తనకు సపోర్ట్ చేస్తున్న అందరికి ధన్యవాదాలు తెలిపిన సిద్దూ జొన్నలగడ్డ 'టిల్లు 2'ని 2023 మార్చి లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామన్నాడు. ఇక రూమర్స్ పై త్వరలోనే ఓ స్పెషల్ ఇంటర్వ్యూతో సమాధానం చెబుతానన్నాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. రూమర్స్ పై సిద్దూ ఎలా.. ఏమని క్లారిటీ ఇస్తాడో వేచి చూడాల్సిందే. అయితే హీరోయిన్ మరిదంట కదా అంటూ నెటిజన్ లు అడిగిన ప్రశ్నకు మాత్రం సిద్దూ రిప్లై ఇవ్వకపోవడం గమనార్హం.

# ఆర్ఆర్ఆర్ కి ఆస్కార్ కాకుండా మరోటి..!





టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ ఆర్ ఆర్ సినిమా జాతీయ స్థాయిలో దక్కించుకున్న వసూళ్ల విషయం గురించి ఇప్పటి వరకు చర్చ జరిగింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో దక్కుతున్న గౌరవం మరియు అవార్డుల గురించి చర్చ మొదలు అయ్యింది. ఆర్ ఆర్ ఆర్ సినిమా ఆస్కార్ నామినేషన్ ను దక్కించుకోవడం ఖాయం అంటూ అంతా నమ్మకంతో ఉన్నారు. ప్రైవేట్ గా ఆర్ ఆర్ ఆర్ సినిమా యూనిట్ సభ్యులు నామినేషన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు ఏమో కానీ పలు అంతర్జాతీయ స్థాయి అవార్డులు ఈ సినిమాకు దక్కుతున్నాయి. ఆస్కార్ ముందు ఇలా అంతర్జాతీయ స్థాయి అవార్డులు రావడం పట్ల చిత్ర యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆస్కార్ అవార్డ్ కూడా దక్కడం ఖాయం అంటున్నారు. తాజాగా ఆర్ఆర్ఆర్ సినిమా సన్ సెట్ సర్కిల్ అవార్డును సొంతం చేసుకుంది. ఉత్తమ ఇంటర్నేషనల్ ఫీచర్డ్ ఫిల్మ్ కేటగిరీలో ఆర్ ఆర్ ఆర్ సినిమాకు గాను సన్ సెట్ సర్కిల్ అవార్డు దక్కింది. అంతర్జాతీయ స్థాయిలో వీరు సినిమాలకు అవార్డులు ఇస్తున్నారు. ఆస్కార్ రేంజ్ కాకున్నా కూడా అంతర్జాతీయ స్థాయి అవార్డు అవ్వడంతో రామ్ చరణ్.. ఎన్టీఆర్ అభిమానులు మరోసారి హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ ఆర్ ఆర్ సినిమా కు కీరవాణి సంగీతాన్ని అందించాడు. రామ్ చరణ్ అల్లూరి పాత్రలో నటించగా ఎన్టీఆర్ కొమురం భీమ్ పాత్రలో నటించాడు. ఈ సినిమా లో ఆలియా భట్ హీరోయిన్ గా నటించగా అజయ్ దేవగన్ కీలక పాత్రలో కనిపించాడు. సినిమా ఓటీటీ ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రేక్షకులను అలరించింది. కనుక అక్కడ పలు అవార్డులు దక్కుతున్నాయి.

## మహేష్ తో 'గ్లోబ్ ట్రాటింగ్ అడ్వంచరస్' అంటే ఇలా!



ఎస్ ఎస్ ఎంబీ 29వ చిత్రం పాన్ ఇండియా అని ఇప్పటికే కన్ఫమ్ అయింది. కానీ దేశం గర్వించదగ్గ దర్శకుడు రాజమౌళి అంతకు మించి ఈ చిత్రాన్ని తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. జక్కన్న అమెరికా వెళ్లిన నాటి నుంచి తిరిగొచ్చే వరకూ మహేష్ సినిమా గురించి చర్చ సాగుతూనే ఉంది. హాలీవుడ్ దిగ్గజాలతో మహేష్ సినిమా గురించి డిస్కషన్స్ చేసినట్లు తెలుస్తోంది. విజువల్ ట్రీట్' బాహుబలి' సినిమాతో జక్కన్న తనలో ఓ రకమైన భావాన్ని బయటపెట్టగిలిగారు. అటుపై 'ఆర్ ఆర్' సినిమాతో మరో రకమైన ఆలోచనా విధానాన్ని వెండి తెరపై ఆవిష్కరించి షెభాష్ అనిపించుకున్నారు. ఇంకా ఆయన మనసులో సాధించాల్సింది చాలా ఉందని బలమైన కోర్కెలున్నాయి. అందులో ఒకటి మహేష్ ని హాలీవుడ్ రేంజ్ లో ఎలివేట్ చేయడం. అందుకే ఈ సినిమా గురించి అంతర్జాతీయ స్థాయిలో ప్రారంభానికి ముందే ప్రమోట్ చేస్తున్నారు. సాహసో పేతమైన కథలో మహేష్ కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి? అంటూ అంచనాలు అంతకంతకు పెంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియానా జోన్స్ సిరీస్ లాంటి సినిమాచేయాలని ఉందని....మహేష్ తో అలాంటి సినిమానే చేస్తున్నట్లు రివీల్ చేసారు. అందుకే గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచరస్ గా ఈ సినిమా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. మరి ఈ గ్లోబ్ అడ్వంచరస్ అంటే? ఏంటో ఓసారి చూద్దాం. గ్లోబ్ ట్రాటింగ్ అనే పదానికి అర్థం 'వెతకటం దగ్గర నుంచి' చాలా దూరమైన ప్రయాణం అనే అర్థాలు ఉన్నాయి.

# చంద్రముఖి 2 కోసం బాలీవుడ్ క్వీన్?



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా 2005 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హారర్ మూవీ చంద్రముఖి ఏ స్థాయిలో సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడంతో మళ్లీ అదే కథకు సీక్వెల్ తీసుకురావాలి అని దర్శకుడు పీ. వాసు పదేళ్ల క్రితమే ప్రయత్నాలు చేశాడు. కానీ సరైన కథ సెట్ అవ్వకపోవడంతో దాదాపు అందరూ కూడా విషయాన్ని మర్చిపోయారు. ఇక మళ్ళీ ఇన్నాళ్లకు దర్శకుడు సీక్వెల్ కథను తెరపైకి తీసుకు వస్తున్నాడు. అయితే ఈసారి సూపర్ స్టార్ రజినీకాంత్ కాకుండా డాన్స్ కొరియోగ్రాఫర్ నుంచి స్టార్ హీరోగా ఎదిగిన రాఘవ లారెన్స్ హీరోగా నటించబోతున్నాడు. చంద్రముఖి 2 షూటింగ్ మొదలుపెట్టి చాలా కాలం అయినప్పటికీ కూడా మధ్యలో కొన్ని బ్రేకులు పడడంతో వాయిదా పడుతూ వస్తోంది. ఇక ఇటీవల హైదరాబాదులో మళ్ళీ ఈ సినిమాకు సంబంధించిన మరొక కొత్త షెడ్యూల్లో మొదలుపెట్టారు. ఇక కీలక సన్నివేశాలు ముగిసిన అనంతరం మరో రెండు షెడ్యూల్ స్ఫూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అయితే ప్రస్తుతం వినిపిస్తున్న మరొక టాక్ ప్రకారం ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ క్వీన్ కంగనా రనౌత్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు ఇదివరకే ఆమెకు కథ గురించి చెప్పడంతో పాజిటివ్ గా స్పందించినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో ఆమె తన నిర్ణయాన్ని ఇంకా చెప్పలేదని తెలుస్తోంది. త్వరలోనే అధికారికంగా క్లారిటీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్స్ అత్యధిక పారితోషికం అందుకుంటున్న వారిలో కంగనా ఒకరు. అయితే ఆమె నటించిన గత నాలుగు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశపరిచాయి. ఇక ఇప్పుడు చంద్రముఖి సీక్వెల్లో నటిస్తే సౌత్ లో కొంత క్రేజ్ వచ్చే అవకాశం ఉంటుంది. మరి ఈ సినిమా చేయడానికి ఆమె ఒప్పుకుంటుందో లేదో చూడాలి.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989